దర్శించండి - తరించండి

స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం

కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.

సత్య ప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...

శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి

శాశ్వత అన్నదాన ట్రస్టులో భాగస్వాములు కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కాణిపాకం బ్రాంచ్

A/c No. 30178925930, IFSC No. SBIN0010105

మరిన్ని వివరాలకు : 08573-281112, 281747



# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

Circulated Telangana & Andhra Pradesh States

సంపుటి : 23 | సంచిక : 252 | ది. 13-12-2024 | విజయవాడ | శుక్రవారం | పేజీలు : 8 | వెల : రూ.1/-


## జమిలికి కేంద్ర క్యాబినెట్ ఆమోదం

- బిల్లుకు పార్లమెంట్ ఆమోదముద్రే తరువాయి

**న్యూఢిల్లీ,డిసెంబర్ 12 (వార్తాప్రభ) :** జమిలి ఎన్నికలకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. 'వన్ నేషన్ వన్ ఎలక్షన్' బిల్లుకు కేంద్ర కేబినెట్ ఆమోదం లభించింది.జమిలి ఎన్నికలంటే దేశ వ్యాప్తంగా ఒకే విడతలో ఎన్నికలు అసగా లోక్ సభ ఎన్నికలతో పాటే వివిధ రాష్ట్రాల అసెంబ్లీ లకు ఒకే దఫా ఎన్నికలు నిర్వహించడం. అందుకోసమే కేంద్రం ఈ బిల్లు తీసుకొచ్చింది. భారత మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నేతృత్వంలో ప్రభుత్వం నియమించిన కమిటీ ఈ బిల్లుకు సంబంధించి పలు సిఫారసులు చేసింది. అనంతరం బిల్లుకు కేంద్ర క్యాబినెట్ ఆమోద ముద్ర వేసింది. ఇక మిగిలింది బిల్లు పార్లమెంట్ ఆమోదం పొందడమే. బిల్లు పార్లమెంట్ ఆమోద ముద్ర పడితే వివిధ రాష్ట్రాల అసెంబ్లీలకు, లోక్ సభకు ఒకేసారి ఎన్నికలు జరగనున్నాయి.

# 20 లక్షలు ఉద్యోగాలు ప్రభుత్వ లక్ష్యం

- నియోజకవర్గానికి ఒక ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటు
- రైతులను భాగస్వాములను చేయండి.
- గతంలో రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాలంటే పారిశ్రామికవేత్తలు భయపడ్డారు.
- కలెక్టర్లకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశం








**అమరావతి,డిసెంబర్ 12 (వార్తాప్రభ):** ప్రతి జిల్లాలో ఎన్ని ఉద్యోగాలు కల్పించామనేది ప్రాతిపదికగా జిల్లా కలెక్టర్లు పనిచేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కలెక్టర్లకు స్పష్టమైన ఆదేశాలిచ్చారు. కలెక్టర్ల సదస్సులో భాగంగా రెండో రోజు పరిశ్రమల శాఖ కార్యదర్శి యువరాజ్ ఆ శాఖ ప్రగతిపై ప్రజెంటేషన్ ఇచ్చారు. దీనిపై సీఎం మాట్లాడుతూ.. 20 లక్షల ఉద్యోగాల కల్పన ప్రభుత్వ లక్ష్యమని, ప్రతి జిల్లాలోనూ ఎన్ని పెట్టుబడులు వస్తున్నాయి? వచ్చిన పెట్టుబడుల ద్వారా ఎన్ని ఉద్యోగాలు కల్పించామనే అంశాలపై కలెక్టర్లు దృష్టిపెట్టాలన్నారు. ప్రతి జిల్లా కలెక్టరు రాబోయే కలెక్టర్ల సదస్సుకు దీనిపైన స్పష్టమైన వివరాలతో రావాలని సూచించారు. పెట్టుబడులకు సంబంధించి జిల్లాలో నిర్వహించాల్సిన సమావేశాల పట్ల కలెక్టర్లు శ్రద్ధకనబరచకపోవడంపై సీఎం అసంతృప్తి వ్యక్తం చేశారు. చిత్తూరు, అల్లూరి సీతారామరాజు జిల్లాలు అసలు ఒక్క సమావేశం నిర్వహించకపోవడం సరికాదన్నారు. స్పీడ్ ఆఫ్ బిజినెస్ పనులు వేగవంతంగా చేయాలన్నారు.

**రైతులను భాగస్వాములను చేయండి..** జిల్లాల్లో పరిశ్రమలు నెలకొల్పడంలో, భూసేకరణలో రైతులను భాగస్వాములను చేయాలని ముఖ్యమంత్రి సూచించారు. రైతులందరూ కలిసి తమ భూములను ఒక ఇండస్ట్రియల్ పార్కుగా వారే అభివృద్ధి చేసుకుంటామని ముందుకొస్తే వారికి ప్రోత్సాహమివ్వాలని, రైతుల నుంచి పరిశ్రమల కొరకు భూములు సేకరించాల్సి వచ్చినప్పుడు వారిని భాగస్వాములను చేసి అంతిమంగా భూమిలిచ్చిన రైతులు ఎక్కువ లబ్ధి పొందేలా కలెక్టర్లు వ్యవహరించాలన్నారు. దీనికి అమరావతి రాజధానికి చేపట్టిన భూ సేకరణను ఆదర్శంగా తీసుకోవాలన్నారు.

**అనుమతుల జాప్యం తగదు..** పరిశ్రమలకు అనుమతులు మంజూరు చేయడంలో అదికారులు, జిల్లా కలెక్టర్లు ఎంతమాత్రం జాప్యం ప్రదర్శించకూడదన్నారు. జాప్యం జరిగితే ఒక్కోసారి మనవద్ద పెట్టుబడి పెట్టడానికి వచ్చిన పరిశ్రమలు వెళ్లిపోయే ప్రమాదముంటుంది. కొన్ని పెద్ద, పెద్ద పరిశ్రమల స్థాపన ప్రతిపాదనలకు అనుమతులు ఆరు నెలలు, సంవత్సరం ఆలస్యమైతే కొన్నిసార్లు ఆ ప్రాజెక్టే సాధ్యం కాకుండా పోయే ప్రమాదముంటుందన్నారు.

**అనుకూల వాతావరణం కల్పించాలి..** గతంలో రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాలంటే పారిశ్రామికవేత్తలు బయపడే పరిస్థితులు నెలకొన్న విషయాన్ని సీఎం ఈ సందర్భంగా గుర్తు చేశారు. పరిశ్రమ పెట్టడానికి వచ్చిన వారిని గత ప్రభుత్వంలో బెదిరించారు. వారిని ఇబ్బందుల పాలు చేశారు. కొంతమంది పరిశ్రమలు పెట్టినవారు భయపడి పొరుగు రాష్ట్రాలకు పారిపోయారు. వారు పోతూ పోతూ మేం ఇక జన్మలో ఏపీలో పెట్టుబడులు పెట్టమని ఆవేదన వ్యక్తం చేస్తూ వెళ్లిన రోజులున్నాయని సీఎం చెప్పారు. ఇప్పుడిప్పుడే పరిస్థితిని గాడిలో పెడుతున్నాం. పెట్టుబడులు పెట్టడానికి ఏపీలో అనుకూల వాతావరణం కల్పిస్తున్నాం. అలాంటి అనుకూల వాతావరణాన్ని పునర్నిర్మించేదుకు జిల్లా కలెక్టర్లు కీలక పాత్ర పోషించాలన్నారు.

**భూ సేకరణలో కలెక్టర్లదే కీలక పాత్ర: యువరాజ్..** జిల్లాల్లో పరిశ్రమల ఏర్పాటుకు కావాల్సిన భూ సేకరణకు సంబంధించి జిల్లా కలెక్టర్లదే కీలకపాత్ర అని పరిశ్రమల శాఖ కార్యదర్శి యువరాజ్ తెలిపారు. ప్రతి నియోజకవర్గానికి ఒక ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటు చేయాలనేది ప్రభుత్వ లక్ష్యమని దీనికి అనుగుణంగా జిల్లా కలెక్టర్లు పనిచేయాలని కోరారు. ప్రతి కుటుంబానికో పారిశ్రామికవేత్త అనే నినాదంతో ప్రభుత్వం ముందుకెళుతోందని, దీనిని సాధించడంలో భాగంగా రాష్ట్రంలో ఎంఎస్ఎంఈలపై సర్వే చేస్తున్నామని, అది జిల్లాల్లో సక్రమంగా జరిగేలా చూడాలని కోరారు. రాష్ట్రంలో 1.40 కోట్ల కుటుంబాలున్నాయని, అలాగే 34 లక్షల ఎంఎస్ఎంఈలు ఉన్నాయన్నారు. దీనిపైన క్షేత్రస్థాయిలో సర్వే సరిగ్గా జరిగేలా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలని కోరారు.

**ఐటీ పార్కుల కొరకు భూములు గుర్తించండి..** రాష్ట్రంలో పెద్ద ఎత్తున ఐటీ పార్కులు ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తోందని, దీనికి సంబంధించి భూములు గుర్తించడానికి కలెక్టర్లు పనిచేయాలన్నారు. విశాఖపట్నంలోని మధురవాడ, కాపులుప్పాడలో 200 ఎకరాల్లో ఐటీ పార్కు ఏర్పాటు చేయనున్నామని, దీనికి సంబంధించిన స్థలాన్ని గుర్తించాలన్నారు. అలాగే మంగళగిరిలో ఐటీ పార్కు ఏర్పాటుకు కావాల్సిన 200 ఎకరాల స్థలం గుర్తించాలన్నారు. కడపలోని కొప్పర్తిలో ఎలక్ట్రానిక్ మ్యానుఫ్యాక్చరింగ్ క్లస్టర్ ఏర్పాటు చేయనున్నామన్నారు. అలాగే తిరుపతిలో కూడా ఎలక్ట్రానిక్ తయారీ క్లస్టర్ కొరకు 500 ఎకరాల స్థలం గుర్తించే అంశంపైనా ఆ జిల్లా కలెక్టరు ప్రయత్నించాలని కోరారు. అలాగే తిరుపతి నగర పరిధిలో ఐటీ పార్కు ఏర్పాటుకు 50 ఎకరాల స్థలం కావాలన్నారు. తిరుపతిలో నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఏర్పాటుకు అవసరమైన 15 ఎకరాల స్థలాన్ని కూడా వెంటనే గుర్తించాలని కోరారు.

## బేడీలు వేసి తీసుకెళ్లాల్సినంత అవసరం ఏమొచ్చింది? : సీఎం రేవంత్ సీరియస్

- గుండెపోటుతో ఆసుపత్రిలో చేరిన హీర్యానాయక్.
- నిమ్స్ ఎమర్జెన్సీ విభాగంలో హీర్యానాయక్‌కు చికిత్స



**హైదరాబాద్, డిసెంబర్ 12 (వార్తాప్రభ) :** లగచర్ల రైతు హీర్యానాయక్‌ను చికిత్స కోసం సంగారెడ్డి ఆసుపత్రికి బేడీలతో తీసుకెళ్లడంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఘటనపై వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. రైతుకు బేడీలు వేసి తీసుకెళ్లాల్సినంత అవసరం ఏమొచ్చిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులపై సీరియస్? అయ్యారు. ప్రజా ప్రభుత్వం ఇలాంటి చర్యలను సహించదని స్పష్టం చేశారు. హీర్యానాయక్ అంశంపై విచారణ జరిపి నివేదిక సమర్పించాలని ఉన్నతాధికారులను సీఎం ఆదేశించారు. పేషెంట్ కండీషన్? నిలకడగా ఉంది :–: మరోవైపు హీర్యానాయక్?కు మెరుగైన చికిత్స కోసం సంగారెడ్డి నుంచి గాంధీకి అక్కడి నుంచి నిమ్స్?కు తరలించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిపై నిమ్స్? హాస్పిటల్? డైరెక్టర్? బీరప్ప స్పందించారు. పేషెంట్ కండిషన్ నిలకడగా ఉందని తెలిపారు. ఈసీజీ, 2D ఎకో, బీపీ, అన్నీ చెక్? చేశామన్న ఆయన అన్నీ నార్మల్?గానే ఉన్నాయని వెల్లడించారు. సీఎం ఆఫీస్? నుంచి మెరుగైన వైద్యం అందించాలని స్పెషల్? ఇన్?స్ట్రక్షన్స్? వచ్చాయని ఆయన తెలిపారు. జనరల్? ఫిజీషియన్స్ డాక్టర్?, కార్డియాలజీ వైద్యులతో పేషెంట్?కు చికిత్స అందిస్తున్నామని వివరించారు. ప్రభుత్వమే బాధ్యత వహించాలి : లగచర్లలో ఫార్మా కంపెనీ ఏర్పాటును వెనక్కి తీసుకున్న సర్కార్, రైతుల పైనా పెట్టిన కేసులను సైతం వెనక్కి తీసుకోవాలని నిందితుల తరపు న్యాయవాది తెలిపారు. మరోవైపు తమ బిడ్డకు ఏదైనా జరిగితే ప్రభుత్వమే బాధ్యత వహించాలని హీర్యానాయక్ తల్లిదండ్రులు డిమాండ్ చేశారు. మరోవైపు ఈ వ్యవహారంపై బీఆర్?ఎస్ నేతలు కేటీఆర్, హరీశ్ రావు? స్పందించారు. దేశానికి అన్నం పెట్టే రైతన్న చేతికి బేడీలు వేసిన కాంగ్రెస్ ప్రభుత్వ దుర్మార్గ వైఖరిని తీవ్రంగా ఖండిస్తున్నట్టు తెలిపారు. రైతు హీర్యా నాయక్ ఉగ్రవాదా..? లేక దోపిడీ దొంగనా..? అని నిలదీశారు. రైతుల పట్ల ఎందుకు ఇంత కర్కశంగా ఎలా వ్యవహరిస్తారని ఆక్షేపించారు. మరోవైపు ఈ ఘటనపై బీఆర్ఎస్? కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్? కూడా స్పందించారు. సంగారెడ్డి జైల్లో ఉన్న లగచర్లకు చెందిన రైతు హీర్యానాయక్ కు గుండెనొప్పి వస్తే బేడీలు వేసి జైలు నుంచి ఆసుపత్రికి తరలించడం క్షమార్హం కాదని కేటీఆర్ మండిపడ్డారు. అంబులెన్స్ లో తీసుకురావాల్సిన వ్యక్తిని బేడీలు వేసుకొని తీసుకొని రావడం ఏ మేరకు సబబని ప్రశ్నించారు.

**ఇదీ జరిగింది :** లగచర్ల దాడి కేసులో రిమాండ్? ఖైదీగా ఉన్న హీర్యానాయక్‌ను సంగారెడ్డి జైలులో వైద్య పరీక్షలు చేసే సమయంలో ఛాతినొప్పి వచ్చింది. దీంతో అతడిని? మొదట సంగారెడ్డి ప్రభుత్వ హాస్పిటల్?లో చికిత్సను అందించారు. మెరుగైన చికిత్స కోసం గాంధీ హాస్పిటల్?కు తరలించారు. అక్కడ హీర్యానాయకు గుండెపోటు రావడంతో పంజాగుట్ట నిమ్స్?కు తరలించారు.

## ఆరు నెలల పాలనలో అనేక అడుగులు వేశాం

- ప్రజల ఆశలు, ఆకాంక్షలు నెరవేరుస్తున్నాం : సీఎం చంద్రబాబు ట్వీట్



**అమరావతి,డిసెంబర్ 12 (వార్తాప్రభ) :** రాష్ట్ర ప్రజల బలమైన కోరికతో ఆవిర్భవించిన ప్రజా ప్రభుత్వ పాలనలో ఆరు నెలలు గడిచింది. నిర్బంధంలో, సంక్షోభంలో, అభద్రతలో గడిపిన ఐదేళ్ల కాలాన్ని ఒక పీడకలగా భావించి తమ అభివృద్ధి కోసం, తమ పిల్లల భవిష్యత్తు కోసం ఎన్నో ఆశలతో కూటమి ప్రభుత్వాన్ని ప్రజలు ఎన్నుకున్నారు. బాధ్యతలు చేపట్టిన తొలి క్షణం నుంచి ప్రజల ఆశలను, ఆకాంక్షలను తీర్చేందుకు నేను, నా మంత్రివర్గ సహచరులు కృషి చేస్తున్నాం. ఈ ఆరు నెలల్లో గాడి తప్పిన వ్యవస్థల్ని సరిదిద్దాం. వెంటిలేటర్‌పై ఉన్న రాష్ట్రానికి ఆక్సిజన్ ఇచ్చి నిలబెట్టాం. సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు, సుపరిపాలనతో వేగవంతమైన నిర్ణయాలతో ప్రజల నమ్మకాన్ని నిలబెట్టాం. 'రాష్ట్రమే ఫస్ట్...ప్రజలే ఫైనల్' అనే నినాదంతో ప్రతిక్షణం ప్రజలకు మంచి చేసేందుకు పనిచేస్తున్నాం. చేయాల్సింది ఎంతో ఉందనే బాధ్యతను గుర్తెరిగి...ప్రణాళికతో ముందుకు వెళ్తున్నాం. మీ ఆశీస్సులు, భాగస్వామ్యంతో...స్వర్ణాంధ్ర - 2047 విజన్ తో ఆంధ్రప్రదేశ్ ను నెంబర్ 1 గా నిలబెడతాం. అని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

## మీకున్న అధికారులు ఉపయోగించి మీ శక్తి ఏంటో నిరూపించుకోండి

- కలెక్టర్ల సదస్సులో రెవిన్యూ శాఖ ప్రత్యేక ప్రదాన కార్యదర్శి ఆర్పీ సిసోడియా



**అమరావతి, డిసెంబర్ 12 (వార్తాప్రభ) :** రెవెన్యూ శాఖ పట్ల ప్రజల్లో సన్నగిల్లిన నమ్మకాన్ని మళ్లీ నిలబెట్టడానికి రెవెన్యూ సదస్సులు ఒక మంచి అవకాశమని, రెవెన్యూ, సీసీఎల్ఏ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్పీ సిసోడియా అన్నారు. రెవెన్యూ శాఖపై ఆయన కలెక్టర్ల సదస్సులో మాట్లాడారు. రెవెన్యూ శాఖకు వచ్చిన ప్రతి ఫిర్యాదును కలెక్టర్లు పరిష్కరించాలని చెప్పారు. జిల్లా కలెక్టర్లకు విశేష అధికారాలున్నాయని, ఆ అధికారాలకు ఉన్న పవర్ ఏంటో చూపించాల్సిన తరుణం వచ్చిందన్నారు. హనుమంతుడి శక్తి ఏంటో హనుమంతుడికి తెలీదన్నట్లు చాలా మంది కలెక్టర్లకు తాము ఎంత శక్తిమంతులో తెలీదనే రీతిలో ఉన్నారని చమత్కరించారు. తల్లిదండ్రుల నుంచి భూములు రాయించుకుని వీధుల్లో వదిలేసిన బిడ్డలను విచారించి వారిని నెల రోజుల జైల్లో పెట్టగల అధికారం కూడా కేంద్ర ప్రభుత్వం కల్పించిందని గుర్తుచేశారు. ఇలాంటి చట్టాలను అధికారులు సమర్థంగా వినియోగిస్తే వీధుల్లో అనాధలుగా తిరిగే తల్లిదండ్రులు కనిపించరని అన్నారు.

**డిజిట్ లాక్ వేరొకరికి ఇవ్వొద్దు...** జిల్లాల్లో ఎమ్మార్వోలు ఎవ్వరూ కూడా తమ డిజిటల్ లాకర్ ఇంకెవరికీ ఇవ్వకూడదని స్పష్టం చేశారు. కొన్ని ప్రాంతాల్లో ఎమ్మార్వోలు తమ డిజిటల్ కీని అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు ఇచ్చి వారిపైన ఆధారపడి పనిచేయించిన దాఖలాలు ఉన్నాయని చెప్పారు. అలా ఎవరైనా చేస్తే వారికి కఠిన శిక్ష తప్పదన్నారు. దీనిపై జిల్లా కలెక్టర్లు పరిశీలన జరపాలన్నారు. అన్ని ఎమ్మార్వో, ఆర్డీఓ కార్యాలయాల వద్ద సర్వేలియన్స్ కెమెరాలు పెట్టామన్నారు. జిల్లా కలెక్టర్లు ఫేస్ ఆఫ్ ది గవర్నమెంటు లాంటి వారని కలెక్టర్లు ప్రజలతో స్నేహపూర్వకంగా వ్యవహరించాలన్నారు. మీ అధికారాలన్నీ ఉపయోగించి మళ్లీ రెవెన్యూ శాఖ ప్రతిష్ఠకు ప్రాణం పోయాలని కలెక్టర్లను కోరారు.

## ఏపీలో తల్లిదండ్రులు చనిపోయిన పిల్లలకూ పింఛన్లు ఇవ్వాలి: సీఎం చంద్రబాబు

**అమరావతి,డిసెంబర్ 12 (వార్తాప్రభ) :** ఏపీలో తల్లిదండ్రులు చనిపోయిన చిన్నారులకూ పింఛన్లు ఇవ్వాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. కలెక్టర్ల సదస్సులో ఈమేరకు ఆయన సూచించారు. ఇక రానున్న 3 నెలల్లో అనర్హులను గుర్తించి పింఛన్లు కట్ చేయాలని స్పష్టం చేశారు.ఆ తర్వాత కూడా అనర్హులు తేలితే కలెక్టర్లను బాధ్యులను చేస్తానని హెచ్చరించారు కాగా రాష్ట్రవ్యాప్తంగా సుమారు 6 లక్షల మంది అనర్హులకు పింఛన్లు పంపిణీ చేస్తున్నట్లు మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు.

## స్వర్ణాంధ్ర-2047.. చారిత్రక ఘట్టానికి సన్నద్ధం

- విజన్ డాక్యుమెంట్ ఆవిష్కరణకు ఇందిరాగాంధీ
- మునిసిపల్ మైదానంలో పకడ్బందీ ఏర్పాట్లు
- ఐఏఎస్ అధికారుల సారథ్యంలో ప్రత్యేక బృందాలు



**విజయవాడ,డిసెంబర్ 12 (వార్తాప్రభ) :** ఐశ్వర్యం, ఆరోగ్యం, ఆనంద (వెల్తీ, హెల్తీ, హ్యాపీ) శోభిత ఆంధ్రప్రదేశ్ సాకారం లక్ష్యంగా స్వర్ణాంధ్ర ఏ 2047 విజన్ డాక్యుమెంట్ ఆవిష్కరణ కార్యక్రమం ఈ నెల 13వ తేదీ శుక్రవారం ఇందిరాగాంధీ మునిసిపల్ మైదానంలో వైభవంగా జరగనుంది. ఇందుకు ఐఏఎస్ అధికారుల సారథ్యంలో ప్రత్యేక బృందాలు పకడ్బందీ ఏర్పాట్లు చేశాయి. 26 జిల్లాల నుంచి అతిథులు కార్యక్రమానికి హాజరుకానున్నారు. విద్య, మహిళా సాధికారత, టెక్నాలజీ, ఆరోగ్యం, వ్యవసాయం, స్వచ్ఛంద సేవ.. ఇలా వివిధ విభాగాల్లో విశేష సేవలందిస్తున్న వారూ ప్రత్యేక ఆహ్వానితులుగా కార్యక్రమంలో పాల్గొంటారు. 500 బస్సుల్లో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి ప్రజలు రానున్నారు. దాదాపు 30 వేల మంది కార్యక్రమానికి హాజరవుతారు. ఎవరికీ ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రణాళిక ప్రకారం ఏర్పాట్లు చేశారు. వివిధ జిల్లాల అధికారులతో సమన్వయానికి ప్రత్యేకంగా కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశారు. 500 బస్సులతో పాటు కార్లకు అవసరమైన 24 పార్కింగ్ ప్రాంతాలు ఏర్పాటు చేశారు. బస్సుల కోసం ప్రత్యేకంగా ఏడు పార్కింగ్ ప్లేస్‌లను సిద్ధం చేశారు. పోలీసు శాఖ ఆధ్వర్యంలో పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేయడం జరిగింది. ఎవరికీ ఇబ్బంది లేకుండా వివిధ రకాల పాస్‌లను జారీచేయడం జరుగుతోంది. వీవీఐపీ, వీఐపీ, పబ్లిక్ తదితర గ్యాలరీకు ఇన్‌ఛార్జ్‌లను నియమించారు. ప్రతి గ్యాలరీకి అవసరమైన సౌకర్యాలు కల్పించేందుకు బృందాలు ఏర్పాటు చేశారు. పబ్లిక్ అడ్రెసింగ్ సిస్టమ్, ఎల్ఈడీ భారీ తెరలను ఏర్పాటు చేశారు. విజన్ డాక్యుమెంట్‌ను ప్రతిబింబించేలా 10 ఇతివృత్తాలతో ప్రదర్శనలు కార్యక్రమంలో భాగం కానున్నాయి. విజన్ డాక్యుమెంట్ ప్రజంటేషన్, స్టాళ్లు, నిరంతర విద్యుత్ సరఫరా, తాగునీటి సరఫరా, అల్పాహారం, పారిశుద్ధ్యం, రవాణా, వైద్య శిబిరాలు తదితర ఏర్పాట్లను గురువారం మునిసిపల్ మైదానంలో రాష్ట్ర పన్నుల చీఫ్ కమిషనర్ బాబు.ఎ, ముఖ్యమంత్రి కార్యదర్శి పీఎస్ ప్రద్యుమ్న, ప్రిన్సిపల్ సెక్రటరీ పీయూష్ కుమార్, సెర్ప్ సీఈవో జి.వీరపాండ్యన్, అదనపు కార్యదర్శి (ఫైనాన్స్) జె.నివాస్, శాప్ వీసీ అండ్ ఎండీ గిరీశ పీఎస్, ఐ అండ్ పీఆర్ డైరెక్టర్ హిమాన్షు శుక్లా తదితర రాష్ట్రస్థాయి అధికారులతో పాటు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, జాయింట్ కలెక్టర్ డా. నిధి మీనా, పోలీస్ కమిషనర్ ఎస్వీ రాజశేఖరబాబు, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ఎం తదితరులు చర్చించి, ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఎక్కడా ఎలాంటి లోటుపాట్లు జరక్కుండా కార్యక్రమాన్ని విజయవంతంగా చేయడానికి సమన్వయంతో పనిచేయాలని ఈ సందర్భంగా అధికారులకు సూచించారు.

## మంత్రివర్గ విస్తరణపై నిర్ణయం హైకమాండ్‌దే: భట్టి విక్రమార్క




**న్యూఢిల్లీ,డిసెంబర్ 12 (వార్తాప్రభ) :** తెలంగాణ మంత్రివర్గ విస్తరణపై హైకమాండే నిర్ణయం తీసుకుంటుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పాలనపై 50 శాతానికి పైగా ప్రజలు సంతృప్తిగా ఉన్నారని చెప్పారు. దిల్లీలో మీడియాతో ఆయన చిట్‌చాట్ నిర్వహించారు. ప్రభుత్వ పాలన పట్ల ప్రజలు వందశాతం సంతోషంగా ఉంటారనుకోవట్లేదు. ప్రజాస్వా మ్యం అంటే ఎంతో కొంత వ్యతిరేకత ఉంటుంది. హైడ్రాకు పేద, ధనిక అనే తేడా లేదు. తెలంగాణ తల్లి గతంలో అధికారికంగా లేదు" అని భట్టి విక్రమార్క వ్యాఖ్యానించారు.

## భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: హోంమంత్రి అనిత



**అమరావతి,డిసెంబర్ 12 (వార్తాప్రభ) :** బంగాళాఖాతంలో తీవ్ర అల్పపీడనం కారణంగా రాయలసీమ, దక్షిణ కోస్తా జిల్లాలో వర్షాలు కురుస్తున్నాయి. దీనిపై రాష్ట్ర హోంమంత్రి అనిత స్పందించారు. భారీ వర్షాల దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. వర్ష ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని అనిత అధికారులను ఆదేశించారు. ఘాట్ రోడ్లు, కొండచరియలు ఉండే ప్రాంతా ల్లో ముందస్తు రక్షణ చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. వర్షాలు కురుస్తున్న ప్రాంతాల ప్రజలకు హెచ్చరిక సందేశాలు పంపాలని సూచించారు. కాగా, ఆగ్నేయ బంగాళాఖాతాన్ని ఆనుకుని నైరుతి బంగాళాఖాతంలో కొనసాగుతున్న తీవ్ర అల్పపీడనం రాగల 24 గంటల్లో బలహీనపడుతుందని భారత వాతావరణ సంస్థ (ఐఎండీ) వెల్లడించింది.


## ప్రకటన

ఇందు మూలముగా సమస్త జనులకు తెలియజేయునది ఏమనగా.. మద్దంశెట్టి (లేటు) జానకి రామయ్య గార్కి రిజిస్టర్డ్ విక్రయ దస్తావేజు నెం.7380/2020 తేది 29-12-2020 ద్వారా కృష్ణా జిల్లా , మచిలీపట్నం, మాచవరం లో మునిసిపల్ వార్డ్ 16, ఇంటి నెం.16/139-4A (ప్రస్తుతం) రు లో 99 చదరపు గజములలో ఉన్న ఆర్.సి.సి. కప్పు గల ఈ క్రింది మరియు మొదటి అంతస్తు బిల్డింగ్ వారికీ సంక్రమించినది. మద్దంశెట్టి జానకి రామయ్య గారు సదరు ఆస్తి ని అనుభవిస్తూ.. ది.15-11-2023 న మరణించినారు. కావున అతని వారసులు అయిన మద్దంశెట్టి సాయి ధినేష్ మరియు కొమ్ము శరణ్య గార్లు రిజిస్టర్డ్ హక్కు విడుదల దస్తావేజు నెం.27572/2024 ది.23-11-2024 ద్వారా పంపకాలు చేసుకునియున్నారు. అట్టిపంపకాలలో మద్దంశెట్టి సాయి ధినేష్ గారికి మాచవరం లో మునిసిపల్ వార్డ్ 16, ఇంటి నెం.16/139-4A (ప్రస్తుతం) రు లో 99 చదరపు గజములలో ఉన్న ఆర్.సి.సి. కప్పు గల క్రింది మరియు మొదటి అంతస్తు బిల్డింగ్ ఈ క్రింది తెలుపబడిన హద్దులతో తన వాటాకి సంక్రమించినది. కావున మద్దంశెట్టి సాయి ధినేష్ గారు అట్టి ఆస్తిని Repco Home Finance Ltd, Machilipatnam సంస్థలో కుదవ పెట్టి (mortgage) అప్పు పొందుటకు దరఖాస్తు చేసుకునియున్నారు. కావున అట్టి ఆస్తి పై ఎవరికైనా అభ్యంతరములు ఉన్నచో లేక కోర్ట్ తగాదాలు ఉన్నచో అట్టి వారు ఈ ప్రకటన తేదీ నుండి వారం రోజుల లోపు చట్టపరమైన దస్తావేజులతో మా ఆఫీసుకు వచ్చి లిఖితపూర్వకముగా అభ్యంతరములు సకాలములో తెలుపగలరు. సకాలంలో అభ్యంతరములు రానిచో అట్టి ఆస్థిని మద్దంశెట్టి సాయి ధినేష్ గార్కి సక్రమమైన పద్ధతి లో తనకు సంక్రమించినది అని నమ్మి Repco Home Finance Ltd, Machilipatnam వారు వారి యొక్క నియమ నిబంధనలు ప్రకారం మద్దంశెట్టి సాయి ధినేష్ గారి ఆస్థిని మరియు దస్తావేజు ను కుదువ పెట్టుకుని అప్పు మంజూరు చేయుటకు నిర్ణయం తీసుకొనగలరు.

Repco Home Finance Ltd, Machilipatnam
వారి అనుమతితో

పోతుల మురళీ కృష్ణ, అడ్వకేట్
డోర్ నెం.19/465, సర్కార్ తోట, మచిలీపట్నం.
సెల్ నెం.9392912347

# డిసెంబర్ 14 న పిఠాపురం శ్రీ విశ్వ విజ్ఞాన విద్య ఆధ్యాత్మిక పీఠం నందు శ్రీమద్భగవద్గీత అష్టావధానం



**కాకినాడ,డిసెంబర్ 12 (వార్తాప్రభ) :** గీతా జయంతి సందర్భంగా డిసెంబర్ 14 వ తేదీ శనివారం కాకినాడ జిల్లా పిఠాపురం నందలి శ్రీ విశ్వ విజ్ఞాన విద్య ఆధ్యాత్మిక పీఠం నందు శ్రీమద్భగవద్గీత అష్టావధానం, కవి పండితులకు సత్కార కార్యక్రమాలు నిర్వహించనున్నామని పీఠం కన్వీనర్ పేరూరి సూరిబాబు పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు.పిఠాపురం రైల్వే ఫ్లై ఓవర్ వద్ద గల పీఠం ప్రధాన ఆశ్రమం నందు పీఠాధి పతి బ్రహ్మర్షి డాక్టర్ ఉమర్ ఆలీషా అధ్యక్షతన సాయంత్రం 4 గంటల నుండి రాత్రి 8 గంటల వరకూ ఈ కార్యక్రమం నిర్వహించబడుతుందని ఆయన పేర్కొన్నారు. తిరుపతి రాష్ట్రీయ సంస్కృత విశ్వవిద్యా లయానికి చెందిన అష్టావధాని యర్రంశెట్టి ఉమామహేశ్వరరావు నేతృత్వంలో జరిగే ఈ అవధాన కార్యక్రమానికి నరసాపురం నకు చెందిన గురు సహస్రావధాని డాక్టర్ కడిమిళ్ల వరప్రసాద్ సంచాలకులుగా వ్యవరరిస్తారని తెలిపారు. ఈ అవధాన ప్రక్రియలో లింగాల యాజ్ఞవల్క్య శర్మ, జోశ్యుల కృష్ణబాబు, అష్టావ ధాని కాకరపర్తి దుర్గాప్రసాద్,మార్ని జానకిరామ చౌదరి, దాయన సురేష్ చంద్రజీ, శతావధాని పోచినపెద్ది సుబ్రహ్మణ్యం,డాక్టర్ వేదుల శ్రీరామ శర్మ (శిరీష కవి), సూరంపూడి వేంకట రమణలు పృచ్ఛకులుగా వ్యవహ రిస్తారని వెల్లడించారు. అవధాన కార్యక్రమం సందర్భంగా నర్తన రుషి డాక్టర్ సప్పా దుర్గా ప్రసాద్ నేతృత్వంలో పునః సృష్టి చేసిన ప్రాచీన ఆగమ సంప్రదాయ నర్తనం,ఆలయ నృత్యముల ప్రదర్శన ఏర్పాటు చేసామని సూరిబాబు తెలిపారు. వందలాదిగా సాహితీవేత్తలు ఈ కార్యక్రమంలో పాల్గొనబోతున్నారని ఆయన వెల్లడించారు.

# జనసేన పార్టీ నీ తిరుగు లేని శక్తి గా తీర్చి దిద్దేందుకు కృషి చేద్దాం

● జనసేన సైనికులకు ఎన్.టీ.ఆర్. జిల్లా అధ్యక్షులు సామినేని ఉదయభాను దశ నిర్దేశం

**పెనుగంచిప్రోలు,డిసెంబర్ 12 (వార్తాప్రభ) :** జనసేన పార్టీ ఎన్ టీ ఆర్ జిల్లా అధ్యక్షులు,మాజీ ప్రభుత్వ విప్ మాజీ ఎమ్మెల్యే సామినేని ఉదయభాను ఆధ్వర్యంలో పెనుగంచిప్రోలు మండలానికి చెందిన వై ఎస్ ఆర్ పార్టీ నుండి 200 మంది నాయకులు, కార్యకర్తలు జనసేన పార్టీలో చేరారు.ఎన్టీఆర్ జిల్లాలో జనసేన పార్టీని తిరుగులేని శక్తిగా తీర్చిదిద్దేందుకు జనసేన సైనికులందరూ అవిశ్రాంత కృషి చేయాలని సామినేని. ఉదయభాను పిలుపునిచ్చారు. తాను ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా పర్యటిస్తూ జనసేన పార్టీని క్షేత్రస్థాయి నుంచి బలోపేతం చేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. బుధవారం రాత్రి జగ్గయ్యపేట నియోజకవర్గం లోని పెనుగంచిప్రోలు లో జరిగిన వివిధ కార్యక్రమాలలో సామినేని ఉదయభాను మరియు నందిగామ జనసేన పార్టీ సమన్వయ కర్త తంబలపల్లి. రమాదేవి.ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. ఈసందర్భంగా వై ఎస్ ఆర్ పార్టీ నుండి.పెనుగంచిప్రోలు, ముచ్చింతాల, నవాబుపేట, అనిగండ్లపాడు, తోటచర్ల మరియు ముండ్లపాడు



గ్రామాలకు చెందిన 200 మంది నాయకులు, కార్యకర్తలు. జనసేన పార్టీ లో ఉదయభాను సమక్షంలో జనసేన పార్టీలో చేరారు. అనంతరం పెనుగంచిప్రోలు, ముచ్చింతాల గ్రామాలలో జనసేన పార్టీ జెండా దిమ్మెలను సామినేని ఉదయభాను ఆవిష్కరించారు. పెనుగంచిప్రోలు మండల పార్టీ ఆధ్వర్యంలో గ్రీన్ ల్యాండ్ గార్డెన్స్ నందు జరిగిన సభా కార్యక్రమంలో ఉదయభాను మాట్లాడుతూ జనసేన అధినేత పవన్ కళ్యాణ్ సారధ్యంలో జనసేన పార్టీని గ్రామస్థాయి నుంచి బలోపేతం చేసేలా జన సైనికులు అందరూ శ్రమించాలని అన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులను. ప్రజల కు ఇస్తున్న సంక్షేమ పథకాలను .ప్రతి ఒక్కరూ ప్రజలకు వివరించాలని చెప్పారు. అంతకుముందు జనసేన శ్రేణులు భారీర్యాలీతోఉదయభాను కి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పెనుగంచిప్రోలు సొసైటీ మాజీ అధ్యక్షులు గింజుపల్లి నరసింహారావు, నాయకులు పచ్చల శివ, నవాబుపేట గ్రామ నాయకులు గింజుపల్లి మధు, తోటచర్ల సొసైటీ మాజీ అధ్యక్షులు ముత్తినేని హనుమంతరావు, ముచ్చింతాల గ్రామ నాయకులు గింజుపల్లి శ్రీను, నూకవరపు శ్రీనివాసరావు, అనిగండ్లపాడు గ్రామ నాయకులు బోశెట్టి ధన కోటేశ్వరరావు మరియు గ్రామాలకు చెందిన కార్యకర్తలు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ని వీడి జనసేన పార్టీలో చేరారు.

# రెవెన్యూ సదస్సులతో రైతులకు మేలు

● సర్పంచ్ కాట్రగడ్డ గాంధీ, ఉప సర్పంచ్ మునికోటి నాగరాజు



**దేవరపల్లి,డిసెంబర్ 12 (వార్తాప్రభ) :** భూ హక్కు-భూరక్ష కార్యక్రమం పేరుతో గత వైసీపీ ప్రభుత్వంలో అనేక తప్పులు జరిగాయి. ఆ తప్పులను సరిచేసేందుకు రైతులు కార్యాలయాల చుట్టూ తిరిగి ఇబ్బంది పడకుండా కూటమిప్రభుత్వం అధికారులను గ్రామాలకే పంపుతోందని బందపురం గ్రామ సర్పంచ్ కాట్రగడ్డ గాంధీ అన్నారు పంచాయతీ కార్యాల యం వద్ద గురువారం రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉప సర్పంచ్ మునికోటి నాగరాజు మాట్లాడుతూ ప్రభుత్వం రెవె న్యూ సదస్సులను నిర్వహించి భూ సమస్యలు పరిష్కరిస్తోందని . రెవెన్యూ సదస్సులు పొలం ఉన్న ప్రతీ రైతుకూ ఎంతో ఉపయోగకరం. అన్నారు. ఇది మంచి అవకాశమని రైతులంతా సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ కె.రాజలక్ష్మి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ ఎం.శ్రీనివాస్,వీఆర్వో కె.వెంకటేశ్వరరావు, పంచాయతీ సెక్రటరీ ఎస్.కె మొహిద్దిన్ షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

# మెడికల్ అసోసియేషన్ వారి ఉచిత గుండె వైద్య శిబిరం విజయవంతం





**పెడన,డిసెంబర్ 12 (వార్తాప్రభ) :** విజయవాడకు చెందిన ప్రవీణ్ హాస్పిటల్ ప్రవీణ్ కార్డియాక్ సెంటర్ పెడన పట్టణ హోల్ సేల్ అండ్ రిటైల్ కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక శ్రీ వాసవి ప్రార్థన మందిరం లోగురువారం ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరం విజయవంతం అయింది.ఈ శిబిరం లో గుండె వ్యాధులు మెదడు నరాలు సంబంధించిన రోగులను పరీక్షించారు. ఈ వైద్య చికిత్స శిబిరాన్ని పెడన పట్టణ హోల్సేల్ అండ్ రిటైల్ కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ అధ్యక్షులు, గౌరవ డాక్టరేట్ అవార్డు గ్రహీత డా. కొల్లూరి చిన్నా ప్రారంభించారు. ఈ సందర్భంగా డా. కొల్లూరి మాట్లాడుతూ పెడన పట్టణ పరిసర ప్రాంత పేద ప్రజలకు వైద్య సేవలను అందించే అవకాశం మాకు కల్పించిన ప్రవీణ్ హాస్పిటల్స్ ఎండి డాక్టర్ మద్దిరాల ప్రవీణ్ ఎండి డిఎం వారికి కృతజ్ఞతలు తెలియజేస్తూ ఇక ముందు కూడా పెడన పట్టణ హోల్సేల్ అండ్ రిటైల్ కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మరిన్ని సేవా కార్యక్రమాలు చేయడానికి తగు ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు డా. కొల్లూరి. ఈ శిబిరము నందు ప్రవీణ్ కార్డియాక్ సెంటర్ హాస్పిటల్ కి చెందిన ప్రముఖ డాక్టర్ పోలగని విశ్వనాథ్ ఎండి డిసి వారి వైద్య బృందం వారు గుండెకు సంబంధించిన వ్యాధులు, మెదడు నరాలు సంబంధించిన వ్యాధులతో బాధపడుతున్న వారికి ఈసీజీ 2 డి ఏకో, గుండె ఈకో స్కానింగ్ పరీక్షలు ఉచితముగా నిర్వహించి అవసరమైన వారికి మందులు అందజేశారు. ఈ వైద్య శిబిరం నందు పెడన పట్టణ పరిసర ప్రాంత ప్రజలు150 మందికి వైద్య సేవలను అందించారు. పట్టణ హోల్సేల్ అండ్ రిటైల్ కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ కార్యదర్శి ఆత్మకూరి సురేష్ కుమార్ పర్యవేక్షణ లో జరిగిన ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు కొల్లిపర పూర్ణ ప్రదీప్ కార్యవర్గ సభ్యులు తాడిపర్తి సునీల్ తమ్మన సంతోష్, మద్దుల వంశీ 13 రాకెట్స్ గ్రూప్ సభ్యులు పలువురు తమ అమూల్యమైన సేవలను అందించారు.

# వాటర్ ప్లాంట్ ను ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే ఉదయభాను..



**పెనుగంచిప్రోలు,డిసెంబర్ 12 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు మునేటి ఒడ్డు న వున్న గ్రీన్లాండ్ రెస్టారెంట్ నందు నూతనంగా ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్ ను ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షుడు, మాజీ ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను చేతుల మీదగా మంగళవారం రాత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ పెనుగంచిప్రోలు గ్రామానికి మారుమూల ప్రాంతాలకు మంచినీటి సమస్య పరిష్కారం ఇచ్చే విధంగా వాటర్ ప్లాంట్ కార్యక్రమాన్ని తీసుకున్న పెనుగంచిప్రోలు మాజీ సొసైటీ అధ్యక్షుడు గింజుపల్లి నరసింహారావు అభినందనీయులు అన్నారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ పెనుగంచిప్రోలు మండల అధ్యక్షులు తూనికిపాటి.శివ పచ్చల శివ రాష్ట్ర మాజీ బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ చేని కుమారి రాష్ట్ర బీసీ నాయకులు చేని రాంబాబు జగయ్యపేట్ట నియోజకవర్గం బీసీ సంక్షేమ సంఘం కార్యదర్శి అంగజాల కాశీరాజు,జగ్గయ్యపేట మున్సిపల్ వైస్ చైర్మన్ తుమ్మలప్రభాకర్,మాజీ మండల సమైక్య అధ్యక్షురాలు కాకాని పద్మ,బొమ్మి రాణి, మాదాల వీరయ్య చౌదరి,మాజీ సొసైటీ అధ్యక్షులు నపల్లనేని వెంకటనారాయణ,జిల్లా నాయకులు ఏమని కిషోర్.కోటేశ్వరరావు, శైలజ తిరుమలదేవి, శిరీష లగడపాటి.శంకర్. మరియు జనసేన పార్టీ ఉపాధ్యక్షులు గోపీనాథ్ వినయ్ గ్రామ పార్టీ అధ్యక్షుడు సుంకర నాగరాజు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# జిల్లాలో యాదవ సంఘం బలోపేతానికి చర్యలు



**కాకినాడ,డిసెంబర్ 12 (వార్తాప్రభ) :** కాకినాడతో పాటు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో యాదవ సంఘాన్ని బలోపేతం చేసేందుకు తగు చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా యాదవ సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు యనమల కృష్ణుడు పేర్కొన్నారు. గురువారం జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షుడు కుండల సాయి కుమార్ యాదవ్, అతని మిత్రులను కాకినాడలోని కుండల స్వగృహంలో కలిశారు. కాకినాడ వచ్చిన కృష్ణుడికి సాయికుమార్ శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా కృష్ణుడు, సాయికుమార్ కొంతసేపు ముట్టడించారు. జిల్లాలో యాదవ సంక్షేమ సంఘానికి, అభివృద్ధికి తగు చర్యలు చేపట్టాలన్నారు. త్వరలోనే భారీ ఎత్తున సభ నిర్వహించి యాదవుల అభివృద్ధికి మార్గదర్శకాలు విడుదల చేస్తామని వారు చెప్పారు. కుండల సాయి వెంట యాదవ సంఘం నాయకులు కుండల హేమంత్, మన్నే నాగేశ్వరరావు, నంబూరి రమ, శీను యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక సేవలో పాల్ ఫౌండేషన్ మహిళలకు ఉచిత కుట్టు శిక్షణ మిషన్లు పంపిణీ





**కాకినాడ,డిసెంబర్ 12 (వార్తాప్రభ) :** పాల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగంగా నిరుపేదలకు దుస్తులు, ఆహారం అందించడమే కాకుండా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.దీనిలో భాగంగా గురువారం రాత్రి రేచర్ల పేటలో గల చర్చి ఆవరణలో క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు.ఈ వేడుకల్లో చర్చి సండే స్కూల్ పిల్లలు,యువత క్రీస్తు జననం,చరిత్ర నృత్య ప్రదర్శన, నిర్వహించారు. అనంతరం పాల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కుట్టు శిక్షణలో శిక్షణ పొందిన సుమారు 20మంది మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా పాల్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు జీవన్ పాల్ మాట్లాడుతూ తన తండ్రి ఆశయ సాధనలో భాగంగా ఈ సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు.ఈ సందర్భంగా కుట్టు శిక్షణలో శిక్షణ పొందిన మహిళ మాట్లాడుతూ నిరుపేద మహిళలకు చేతి వృత్తి అయిన కుట్టు శిక్షణ నేర్పించి ఉచితంగా కుట్టు మిషన్లు అందించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు.దీంతో కుటుంబ పోషణకు ఈ కుట్టు శిక్షణ ఎంతగానో ఉపయోగపడుతోంది అన్నారు.ఇంతటి అవకాశం ఇచ్చిన సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు జీవన్ పాల్ కు జీవితాంతం రుణపడి ఉంటామన్నారు.ఈ సందర్భంగా సంఘం కాపరి కుటుంబాన్నిసంఘస్తులందరూ ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో దైవ జనులు,ఎస్తేరు పాల్సన్ ,డిఎల్.రాజు, తదితరులు పాల్గొన్నారు.

# సుస్థిరాభివృద్ధి లక్ష్య సాధన దిశగా పనిచేద్దాం

● ఎంపీడీవో బి.వి.రామకృష్ణ నాయక్ ● లోకలైజేషన్ ఆఫ్ సస్టైనబుల్ డవలప్మెంట్ గోల్స్ పై మొదటి రోజు ముగిసిన శిక్షణా తరగతులు





**జి.కొండూరు,డిసెంబర్ 12 (వార్తాప్రభ) :** సుస్థిరాభివృద్ధి లక్ష్య సాధన దిశగా ముందుకు వెళదామని ఎంపీడీవో బి.వి.రామకృష్ణ నాయక్ అన్నారు.స్థానిక మండల ప్రజా పరిషత్ కమ్యూనిటీ హాలులో లోకలైజేషన్ ఆఫ్ సస్టైనబుల్ డవలప్మెంట్ గోల్స్ పై శిక్షణా తరగతులు గురువారం ప్రారంభమ య్యాయి.రెండు రోజుల పాటు జరిగే ఈ శిక్షణ తరగతులలో జి.కొండూరు మండలంలోని వివిధ శాఖలకు సంబంధించిన మండల స్థాయి అధికారులు,22 గ్రామ పంచాయతీల లో గ్రామపంచాయతీ సర్పంచ్ లు , పంచాయతీ కార్యదర్శులకు అలాగే మండల స్థాయి అధికారులకు, గ్రామ సచివాలయ సిబ్బందికి వివిధ అంశాలపై శిక్షణ ఇస్తారు. మొదటి రోజు శిక్షణ తరగతులలో ఎంపీడీవో రామకృష్ణ నాయక్ మాట్లాడుతూ అందుబాటులో ఉన్న సహజ వనరులను సద్వినియోగం చేసుకుంటూ, అవి భవిష్యత్ తరాల వారికి కూడా అందుబాటులో ఉండేందు కు తగ జాగ్రత్తలను తీసుకోవడం ద్వారా సుస్థిరమైన అభివృద్ధిని సాధించగలుగు తామన్నారు.దీనికోసం ఐక్యరాజ్యసమి తి ఆధ్వర్యంలో 9 సుస్థిరాభివృద్ధి లక్ష్యా లను నిర్దేశించడం జరిగిందన్నారు. ఈ 9 లోకలైజేషన్ ఆఫ్ సస్టైనబుల్ డవలప్మెంట్ గోల్స్ పై వివిధ శాఖల అధికారులు ప్రసంగించారు.పేదరికం లేని మరియు మెరుగైన జీవనోపాధి గ్రామం,ఆరోగ్యకరమైన గ్రామం,చైల్డ్ ఫ్రెండ్లీ పంచాయితీ,నీరు సరిపోయే గ్రామ పంచాయతీ,క్లీన్ అండ్ గ్రీన్ పంచాయితీ, స్వయం సమృద్ధితో కూడిన మౌలిక సదుపాయాలతో పంచాయతీలు,సామాజికంగా న్యాయం సమాజం సురక్షితమైన పంచాయతీ, గుడ్ గవర్నెన్స్ పంచాయితీ వంటి అంశా లపై శిక్షణ ఇచ్చారు.ఈ కార్యక్రమానికి ఎంపిడివో బి.వి.రామకృష్ణ నాయక్ కోర్స్ డైరెక్టర్ గా వ్యవహరించారు.

# ఉచిత మెగా వైద్య శిబిరం బ్రోచర్ విడుదల



**విస్సన్నపేట,డిసెంబర్ 12 (వార్తాప్రభ) :** స్థానిక మండల కేంద్రంలో జిల్లా పరిషత్ హై స్కూల్ ఎదుట ఉన్న చైతన్య ఆర్థో ఆస్పటల్ నందు శనివారం ఉదయం 9 గంటల నుండి మూడు గంటల వరకు ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించడం జరుగుతోందని ఆస్టర్ రమేష్ హాస్పటల్ మరియు చైతన్య ఆర్థో అధినేత డాక్టర్ నెక్కలపు చైతన్య తెలియజేశారు. ఈ సందర్భంగా బ్రోచర్ విడుదల చేశారు .గుండె శ్వాసకోశ మెదడు ఎముకలు మరియు కీళ్లు క్లినికల్ కార్డియాలజిస్ట్ జనరల్ మెడిసిన్ డాక్టర్లు ఈ కార్యక్రమంలో సేవలందిస్తారని ఈ అవకాశాన్ని అందరూ వినియోగించుకోవాల్సిందిగా డాక్టర్లు విజ్ఞప్తి చేశారు.

# ఖమ్మం లో వైభవంగా శ్రీ గోపయ్య స్వామి సమేత శ్రీ తిరుపతమ్మ అమ్మ వార్ల శాంతి కళ్యాణం..



**పెనుగంచిప్రోలు,డిసెంబర్ 12 (వార్తాప్రభ) :** ధర్మ ప్రచారంలో భాగంగా తెలంగాణ రాష్ట్రం ఖమ్మం గ్రామంలో గాంధీ చౌక్ నందు వరప్రదాత శిరిడి సాయి మందిరంలో శ్రీ గోపయ్య స్వామి సమేత శ్రీ తిరుపతమ్మ అమ్మవార్ల శాంతి కళ్యాణం అత్యంత వైభవంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భక్తులు వేలాదిమందిగా పాల్గొని కళ్యాణం విజయవంతం చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో శ్రీ తిరుపతమ్మ అమ్మ వారి ఆలయ ప్రధాన అర్చకులు. మర్రే బోయిన గోపి, శివరాంబోట్ల,ఆంజనేయశర్మ,బిజెపి నాయకురాలు కల్లూరి.శ్రీవాణి లు పాల్గొన్నారు.షిర్డీసాయి మందిరం చైర్మన్ డాక్టర్ వేములపల్లి వెంకటేశ్వరరావు, వైస్ చైర్మన్, సెక్రటరీ, జాయింట్ సెక్రెటరీ, కోశాధికారి మరియు ఈసీ మెంబర్స్ ల ఆధ్వర్యంలో కళ్యాణం ఘనంగా నిర్వహించడం జరిగినది. వీరికి దేవస్థానం తరుపున శేష వస్త్రాలతో సత్కరించి ప్రసాదాలు అందజేశారు.

# 20.56 లక్షల సీఎం ఆర్ ఎఫ్ చెక్కుల పంపిణీ

● ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



**నందిగామ,డిసెంబర్ 12 (వార్తాప్రభ) :** రాష్ట్ర ప్రభుత్వం ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ పేద ప్రజల సహాయార్థం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మంచి మనసుతో బాధితుల కోసం సహాయ నిధులు విడుదల చేస్తున్నట్లు ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పేర్కొన్నారు. గురువారం కానీ ఎమ్మెల్యే కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా విడుదలైన 20,56,562/రులు. నియోజకవర్గంలోని 4 మండలాలలో గల 25 మంది బాధితులకు ఎమ్మెల్యే సౌమ్య పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కోట వీరబాబు ఉన్న నరసింహారావు వాసిరెడ్డి ప్రసాద్ పట్టణ మండల అధ్యక్షులు ఏచురి రాము, వీరంకి వీరస్వామిన్,పట్టణ కార్యదర్శి కా లక్ష్మీనారాయణ తదితర ఎన్డీఏ కూటమి నాయకులు పాల్గొన్నారు.

# కొండ పోరంబోకు సాగు రైతులకు న్యాయం చేయండి



**నందిగామ, డిసెంబర్ 12 (వార్తాప్రభ) :** ప్రభుత్వాలు మారిన రాఘవపురం గ్రామ కొండ భూమి సాగు చేసుకుంటున్నా రైతుల సమస్యలు మాత్రం తీయడం లేదని ఆ గ్రామ రైతులు వాపోయారు. గురువారం మండల పరిధిలోని రాఘవపురం గ్రామంలో జరిగిన గ్రామ రెవెన్యూ సదస్సులో 15 సంవత్సరాలుగా సాగు చేసుకుంటున్న కొండ పోరంబోకు భూములకు పట్టాలు ఇవ్వాలని కోరుతూ 15 మంది దళిత రైతులు అర్జీలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ మండల కార్యదర్శి కే గోపాల్, గ్రామ సర్పంచ్ పెసరమల్లి సురేష్, గ్రామస్తులు రఘు, విశ్రావు,తదితర మహిళలు రైతులు పాల్గొన్నారు.

# రాజమహేంద్రవరం నుండి ప్రధాన నగరాలకు మరిన్ని విమానాలు ప్రారంభించాలి

● కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడి ని కోరిన కాకినాడ ఎంపీ ఉదయ్ శ్రీనివాస్



**కాకినాడ,డిసెంబర్ 12 (వార్తాప్రభ) :** ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాలకు వాణిజ్య రాజధానిగా పేరుగాంచిన రాజ మహేంద్రవరం నుండి దేశంలో ప్రధాన నగరాలకు విమాన సర్వీసులు నడిపేందుకు చర్యలు తీసుకోవాలని కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ కోరారు. గురువారం మధురపూడి విమానాశ్రయం నుండి దేశ రాజధాని న్యూఢిల్లీ కి ఇండిగో సంస్థ ఏర్పాటుచేసిన కొత్త విమాన సర్వీసు ప్రారంభోత్సవం జరిగింది. కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కే. రామ్మోహన్ నాయుడు చేతుల మీదుగా జరిగిన ఈ కార్యక్రమానికి ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రధాని మోడీ నేతృత్వంలో ఎన్డీఏ ప్రభుత్వం విమానయాన రంగం అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని తెలిపారు.కార్యక్రమం అనంతరం కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడుతో భేటీ అయిన ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ మధురపూడి నుండి కొత్త విమాన సర్వీసుల ఆవశ్యకతను వివరించారు. ప్రముఖ పుణ్యక్షేత్రాలుగా పేరుగాంచిన తిరుపతి, షిరిడి నగరాలకు వెళ్లేందుకు ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాల ప్రజలు విశాఖ విజయవాడ కు వెళ్లాల్సి రావడం కష్టతరంగా ఉంటుందని, దీన్ని అధిగమించేందుకు అన్ని రకాల సౌకర్యాలు ఉన్న మధురపూడి విమానాశ్రయం నుండి నేరుగా తిరుపతి, షిరిడి నగరాలకు విమాన సర్వీసులు ప్రారంభించారని కోరారు. దీనిపై మంత్రి రామ్మోహన్ నాయుడు సానుకూలంగా స్పందించినట్టు ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ తెలిపారు.

# ప్రతిభ సేవా భూషణ్ అవార్డ్ పొందిన బి యస్ నారాయణరెడ్డి



**గిద్దలూరు,డిసెంబర్ 12 (వార్తాప్రభ) :** అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా కాకినాడ పట్టణంలోని డి ఫంక్షన్ హాల్ నందు బొడ్డేటి దాస్ సహకారంతో స్వామినాయుడు, కర్రీ భామిరెడ్డి ఆధ్వర్యంలో మంగళవారము ప్రపంచ మానవ హక్కుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా పాల్గొన్న కన్స్యూమర్ కోర్ట్ జడ్జి వసంతరావు, కాకినాడ డి ఎస్పి రఘువీర్, విష్ణు బొడ్డేటి దాస్ స్వామినాయుడు కర్రీ భామిరెడ్డి చేతుల మీదుగా ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ బి యస్ నారాయణరెడ్డి సంఘ సేవకునికి ప్రతిభ సేవా భూషణ్ అవార్డ్, ప్రశంశాపత్రం అందించి శాలువా గజమాలతో ఘన సన్మానం చేశారు. అనంతరం బి యస్ నారాయణ రెడ్డి సంఘ సేవకులు మాట్లాడుతూ నేను స్వచ్ఛందంగా చేసే అనాధ శవాలకు అంత్యక్రియలు కరోనా సమయంలో కరోనా ఆసుపత్రులకు ఐ ఏ హె చ్ వి ఆర్ట్ ఆఫ్ లివింగ్ ద్వారా బద్వేలు 3 గిద్దలూరులో 3 కాన్సన్ట్రేటర్స్ రెండు తాలుకాలోని ఆసుపత్రులకు ఎన్ 95 మాస్కులుపంపిణి ద్దాతల సహాయంతో పేద పిల్లలకు విద్యాసామాగ్రి అందిచడము చెట్లు నాటుట అవే కాకుండా పలు రకాలుగా చేసే సేవా కార్యక్రమాలను గుర్తించి నాకు ఇంత గొప్పగా గజమాలతో నన్ను సత్కరించినందుకు హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు బొడ్డేటి దాస్, స్వామినాయుడు, కర్రీ భామారెడ్డికి ఆర్ట్ ఆఫ్ లివింగ్ తరపున కృతజ్ఞతలు తెలియచేస్తున్నాము. ప్రతిభ సేవా భూషణ్ అవార్డ్ పొందినందుకు బంధువులు ఆర్ట్ ఆఫ్ లివింగ్ సభ్యులు గిద్దలూరు బద్వేల్ తాలూకా ప్రజలు అభిమానులు అభినందించారు. ఈ కార్యక్రమంలో నాలుగు రాష్ట్రాల నుండి వచ్చిన స్వచ్ఛంద సంస్థ యజమానులు, సామాజిక కార్యకర్తలు, రక్తదాతలు పాల్గొన్న ప్రతి ఒక్కరికి భోజన సౌకర్యం ఏర్పాటుచేశిన కాకినాడ పట్టణానికి చెందిన హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ వారు,ఎన్జీవో సభ్యులు, ఫ్రీడమ్ ఫైటర్ ఝాన్సీ లక్ష్మీబాయి వారసురాలు మాచర్ల హై స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు శాంతాబాయి, అభిమానులు పాల్గొన్నారు.



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రము నుంచి బిజెపి పార్టీ అభ్యర్థిగా రాజ్యసభ కు నామినేషన్ దాఖలు చేసిన జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య ను జాతీయ బీసీ సంక్షేమ సంఘ యువజన విభాగ జాతీయ ఉపాధ్యక్షులు తానింకి కిషోర్ యాదవ్ అభినందిస్తున్న చిత్రం **వార్తా ప్రభ, హైదరాబాద్**

# అధైర్య పడవద్దు అండగా ఉంటా

**బాధిత కుటుంబాలను పరామర్శించిన పాలకుర్తి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ హనుమండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి**



**దేవరుప్పుల డిసెంబర్ 12 (వార్తా ప్రభ)** దేవరుప్పుల మండలం కోలుకొండ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు బాసంపల్లి సందీప్ ఇటీవల ఆత్మహత్య చేసుకొని మృతిచెందగా గురువారం పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ హనుమండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, మనోధైర్యాన్ని కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ ఎవ్వరు కూడా అధైర్య పడవద్దు అండగా ఉంటానని, బాధ కుటుంబాలకు హామీ ఇచ్చారు. బాధిత కుటుంబాలకు ఏ కష్టం వచ్చినా ఎల్లవేళలా తన సహాయ సహకారాలు ఉంటాయని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో భాస్కర్, బ్లాక్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, మండల అధ్యక్షులు నల్ల శ్రీరామ్, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, తదితరులు, పాల్గొన్నారు.

# "వజ్ర" అల్లరి మూకలను చెదరగొట్టే వజ్రాయుధము!!

- వజ్ర అల్లర్ల నియంత్రణ వాహనం
- రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ ఎం.శ్రీనివాస్



**పెద్దపల్లి/ గోదావరిఖని: డిసెంబర్ 12 (వార్తాప్రభ ప్రతినిధి)**"వజ్ర" అల్లరి మూకలను చెదరగొట్టే పోలీసుల చేతిలోని వజ్రాయుధము అని తెలిపారు రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ ఎం.శ్రీనివాస్. ఈ మేరకు గురువారం నూతనంగా ట్రెనింగ్ పూర్తి చేసుకున్న ఏఆర్ కానిస్టేబుల్ లకు కమిషనరేట్ హెడ్ క్వార్టర్స్ లో వజ్ర వాహనం వివరాలను క్లుప్తంగా వివరించారు సీపీ. వజ్ర వాహనం ప్రధానంగా భారీ ఎత్తున అల్లర్లు జరిగే సమయంలో ప్రధాన పాత్ర పోషిస్తుందన్నారు. అల్లరి మూకలను చెదరగొట్టేందుకు ఒకేసారి ఈ వజ్రా వాహనం ద్వారా ఏడు సెల్స్ ఉపయోగించి పరిస్థితిని చక్క దిద్దడం జరుగుతుందన్నారు. అలాగే శాంతి భద్రతల విధుల్లో ఉన్న పోలీసుల భద్రత దృష్ట్యా ఈ వాహనానికి చుట్టూ, ఇనుప జల్లెడ ఉంటుందని తెలిపారు. అంతేకాదు ఎక్కువగా ఘర్షణలు చోటుచేసుకుంటున్న సమయంలో పోలీసులు అల్లర్లను కట్టడి చేసేందుకు ఈ వాహనంలో 12 మంది సిబ్బంది సైతం ప్రయాణించే అవకాశం ఉంటుందని తెలిపారు.

## ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పనే ధ్యేయం- బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ

**దుండిగల్ డిసెంబర్ 12 (వార్తాప్రభ)** : ప్రజా సమస్యల పరిష్కారమే



ధ్యేయంగా ముందుకు వెళుతున్నామని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు, ప్రజా ప్రతినిధులు, కాలనీ సభ్యులు, సంఘ సభ్యులు గురువారం కార్యాలయంలో వారిని మర్యాదపూర్వకంగా కలిసి సమస్యలు పరిష్కరించి, మౌలిక వసతులు కల్పించాలని కోరారు. ఆయన సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలిపారు. సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడి సమస్యలను పరిష్కరిస్తామన్నారు. అదే విధంగా పలు ప్రాంతాలలో జరగనున్న వివిధ శుభకార్యాలకు, సేమి క్రిస్మస్ వేడుకులకు హాజరుకావాలని పలువురు ఆహ్వాన పత్రికలను అందజేశారు.

## గణిత పోటీల్లో జిల్లా మొదటి స్థానంలో నిలిచిన శృతి

**దేవరుప్పులడిసెంబర్ 12 (వార్తాప్రభ)** :తెలంగాణ రాష్ట్ర గణిత ఫోరం వారు రాష్ట్ర వ్యాప్తంగా గురువారం నిర్వహించిన జిల్లా స్థాయి గణిత ప్రతిభా పాటవ పోటీలో దేవరుప్పుల మండలం మాధాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 10వ తరగతి విద్యార్థిని దొంతిక శృతి ప్రథమ స్థానం సాధించి జిల్లా అధికారులచే ప్రశంసలు అందుకున్నారు. అలాగే ఈనెల 18న హైదరాబాద్ లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారు. కాగా శృతిని పలువురు అభినందించారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంపై, ఎమ్మెల్యేపై ప్రశ్నల వర్షం!!

- ఆర్.ఎఫ్.సి.ఎల్. జాబ్స్ కుంభకోణం సూత్రధారులపై చర్యలు ఎప్పుడు? ■ 15వేల రూపాయల రైతుబంధు ఏమైంది? ■ ఎల్లంపల్లి డ్యాం భూనిర్వాసితులకు నష్టపరిహారం ఎంత ఇచ్చారు? ■ నిరుద్యోగ భృతి, వృద్ధుల పెన్షన్ పెంపు ఏమైంది? ■ సింగరేణి కార్మికుల సొంతింటి కల, మారుపేర్ల సమస్య పరిష్కారం ఎప్పుడు? ■ రామగుండం నియోజకవర్గం బిజెపి ఇంచార్జ్ కందుల సంధ్యారాణి



**పెద్దపల్లి/ గోదావరిఖని: డిసెంబర్ 12 (వార్తాప్రభ ప్రతినిధి)**కాంగ్రెస్ ప్రభుత్వంపై, రామగుండం ఎమ్మెల్యేపై బిజెపి ఛార్జ్ షీట్ సాక్షిగా ప్రశ్నల వర్షం కురిపించారు రామగుండం నియోజకవర్గం బిజెపి ఇంచార్జ్ కందుల సంధ్యారాణి. ఈ మేరకు గురువారం మీడియా సమావేశం ఏర్పాటు చేసి కాంగ్రెస్ ఏడాది పాలన వైఫల్యాలపై బిజెపి ఛార్జ్ షీట్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ...... ఆర్.ఎఫ్.సి.ఎల్. జాబ్స్ కుంభకోణం సూత్రధారులపై చర్యలు ఎప్పుడు తీసుకుంటారని, 15వేల రూపాయల రైతుబంధు ఏమైంది అని, ఎల్లంపల్లి డ్యాం భూనిర్వాసితులకు నష్టపరిహారం ఎంత ఇచ్చారు అని, నిరుద్యోగ భృతి, వృద్ధుల పెన్షన్ పెంపు ఏమైంది అని ప్రభుత్వాన్ని, స్థానిక ఎమ్మెల్యేను ప్రశ్నించారు. కల్యాణ లక్ష్మి పథకంలో బంగారం ఎప్పటి నుంచి ఇస్తారని, తెలంగాణ అమరవీరుల తల్లిదండ్రులకు 25వేల పింఛన్, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఏమైంది అని క్వశ్చన్ చేశారు. మేజర్ మహిళా విద్యార్థులకు స్కూటీ ఎప్పుడు ఇస్తారని, సింగరేణి రిటైర్డ్ కార్మికుల సొంత ఇంటి కల ఏమైంది అని, మారుపేరుల సమస్య శాశ్వత పరిష్కారం ఎక్కడి వరకు వచ్చిందని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వానికి 17 ప్రశ్నలు, రామగుండం ఎమ్మెల్యేకు 26 ప్రశ్నలు సంధిస్తూ సమాధానం ఇవ్వాలని డిమాండ్ చేశారు.

# 15వ తేదీన దత్త సాయి జయంతి!!

- ముస్తాబవుతున్న షిరిడి సాయిబాబా మందిరం ■ ఉత్సవంలో మహా క్షీరాభిషేకం, పుష్పాభిషేకం, మహా అన్నదానం ■ ఉత్సవ ఆహ్వాన కరపత్రం ఆవిష్కరణ ■ 20వ డివిజన్ కార్పో కన్నూరి సతీష్ కుమార్



**పెద్దపల్లి/ రామగుండం: డిసెంబర్ 12 (వార్తాప్రభ ప్రతినిధి)**డిసెంబర్ నెల 15వ తేదీ ఆదివారం రోజున దత్త సాయి జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించడానికి సన్నాహాలు పూర్తి చేస్తున్నట్లు రామగుండం నగర పాలక సంస్థ 20వ డివిజన్ కార్పోరేటర్ కన్నూరి సతీష్ కుమార్ తెలిపారు. ఈ మేరకు గురువారం దత్త సాయి జయంతి ఉత్సవాల ఆహ్వాన కరపత్రికను ఆవిష్కరించిన కార్పొరేటర్ మాట్లాడారు. రామగుండం రైల్వే స్టేషన్ ప్రాంతంలోని షిరిడి సాయిబాబా మందిరం ఉత్సవాల కోసం ముస్తాబవుతున్నదని సంతోషం వ్యక్తం చేశారు. ఉత్సవాల సందర్భంగా 108 మంది దంపతులచే మహాక్షిరాభిషేకం, పుష్పాభిషేకం, విశిష్ట పూజా కార్యక్రమాల అనంతరం మహా అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కరపత్రిక ఆవిష్కరణ కార్యక్రమంలో సాయిబాబా మందిరం ప్రధాన అర్చకులు రాంపల్లి శ్రీనివాస్ శర్మ, సాయి మాల ధారణ భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

# భరిస్తున్న బతుకులపై ఎన్టీపిసి వెలుగులు!!

- రామగుండం అభివృద్ధికి 1000 కోట్లు కేటాయించాలి ■ 3X800 మె.వా. ప్రాజెక్టులో స్థానికులకు 80% ఔట్ సోర్సింగ్ ఉద్యోగాలు ఇవ్వాలి ■ డిమాండ్లన్నీ అంగీకరిస్తూ అగ్రిమెంట్ బాండ్ విడుదల చేయాలి ■ "పబ్లిక్ హియరింగ్"లో కాంగ్రెస్ పార్టీ గలాన్ని వినిపిస్తాం
- ఎన్టీపిసి కాంగ్రెస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ ఆసిఫ్ పాష



**పెద్దపల్లి/ ఎన్టీపిసి: డిసెంబర్ 12 (వార్తాప్రభ ప్రతినిధి)**భరిస్తున్న బతుకులపై ఎన్టీపిసి వెలుగులు విరజిమ్మాలంటే ప్రభావిత ప్రాంత ప్రజల కోసం, రామగుండం నియోజకవర్గ అభివృద్ధి కోసం 1000కోట్ల రూపాయల కార్పోరేట్




సోషల్ రెస్పాన్సిబిలిటీ ( సిఎస్ఆర్ ) నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు ఎన్టీపిసి కాంగ్రెస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ ఆసిఫ్ పాష. ఈ మేరకు గురువారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆసిఫ్ పాషా ఎన్టీపిసి యాజమాన్యంకు పలు డిమాండ్లను వినిపించారు. ప్రభావిత గ్రామాలను, డివిజన్లను దత్తత తీసుకోవాలని, ఆ ప్రాంతాలలో మౌలిక సదుపాయాలు అయిన రోడ్లు, త్రాగునీరు, లైటింగ్ వ్యవస్థ, డ్రైనేజీ సిస్టం, శానిటేషన్ వ్యవస్థలను ఏర్పాటు చేయాలని, ఆర్వో వాటర్ ప్లాంట్లు నిర్మించాలని, వారానికి ఒకసారి మెడికల్ క్యాంపు ఏర్పాటు చేసి, జనరల్ మెడిసిన్ అందించాలని, మహిళా సాధికారిత కోసం ప్రత్యేక శిక్షణ కేంద్రాలు, స్మార్ట్ స్కేల్స్ ఇండస్ట్రీస్ ఏర్పాటుకు రుణాల మంజూరుకు ష్యూరిటీ ఇవ్వాలి అని, కాంట్రాక్ట్ కార్మికులకు సైతం ఉచిత విద్య, వైద్య సదుపాయాలు కల్పించాలని, నిర్మితం కానున్న 3 ఇంటు 800 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి కర్మాగారంలో స్థానికులకు 80% అవుట్సోర్సింగ్ పద్ధతిన ఉద్యోగ అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రజాభిప్రాయ సేకరణకు ముందే స్థానికుల డిమాండ్లు అన్నింటిపైన ఎన్టిపిసి యాజమాన్యం అగ్రిమెంట్ బాండ్ విడుదల చేసి పబ్లిక్ డొమైన్ లో ఉంచాలని డిమాండ్ చేశారు. మీడియా సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మడిపెల్లి మల్లేష్, హరిప్రసాద్, రాజిరెడ్డి, వెంకట్ రెడ్డి, తూము పద్మ, రమేష్, రవి, భరత్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్ల నిర్మాణాలలో రాజీ పడకుండా నాణ్యతా ప్రమాణాలతో సకాలంలో పూర్తి చేయండి

**- అధికారులకు, కాంట్రాక్టర్లకు కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి ఆదేశం**



**శేరిలింగంపల్లి,డిసెంబర్ 12 (వార్తాప్రభ):** శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోనీ నానక్ రామ్ గుడా లో రూ 59.00 లక్షలతో నూతనంగా చేపడుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను మరియు నేతాజీ నగర్ లో రూ 30.00 లక్షలతో నూతనంగా చేపడుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను గురువారం కాలనీ వాసులతో మరియు జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ అధికారులతో కలిసి పరిశీలించిన గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి. ఈ సందర్భంగా గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ సీసీ రోడ్ నిర్మాణ పనుల్లో నాణ్యతా విషయంలో ఎక్కడా కూడా రాజీ పడకుండా నాణ్యత ప్రమాణాలను పాటించే విధంగా ఎప్పటికప్పుడు అధికారుల పర్యవేక్షణ ఉండాలని అదేవిధంగా రాబోవు కాలంలో కాలనీ వాసులకు ఏలాంటి ఇబ్బందులు తలెత్తకుండా లెవెల్స్ సరి చూసుకుంటూ వీలైనంత త్వరగా సీసీ రోడ్డు నిర్మాణ పనులను పూర్తి చేయాలని అధికారులకు వారు సూచించారు. గచ్చిబౌలి డివిజన్ లో ప్రణాళిక బద్ధంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. అదేవిధంగా భవిష్యత్తులో కూడా మరిన్ని పనులు చేపట్టి కాలనీలలో మౌనిక వసతులు కల్పించి ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామన్నారు. గచ్చిబౌలి డివిజన్ ను అన్ని విధాలుగా అభివృద్ధి చేయడమే తన ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు తన దృష్టికి తీసుకువచ్చిన వెంటనే వాటిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. ప్రజలకు మేలైన మౌలిక వసతుల కల్పనకు పూర్తిగా కట్టుబడి ఉన్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఏఈ రషీద్, గచ్చిబౌలి డివిజన్ ఉపాధ్యక్షులు శివ సింగ్, సీనియర్ నాయకులు, కైలాష్ సింగ్, మాజీ కౌన్సిలర్ ప్రకాశ్ సింగ్, శ్రీకాంత్ రెడ్డి, లోకెందర్ రెడ్డి, సుమన్, బబ్లూ సింగ్, విశాల్ సింగ్, శివ రాజ్ సింగ్, సునీల్ సింగ్, అనాయ్ సింగ్, రవీందర్ సింగ్ జై సింగ్, రాజా సింగ్, శాంకేశ్ సింగ్, వర్క్ ఇన్స్పెక్టర్ లక్ష్మణ్, భిక్షపతి, నానక్ రామ్ గుడా వాసులు, నేతాజీ నగర్ కాలనీ వాసులు, స్థానిక నేతలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వార్తా ప్రభ
హైదరాబాద్

# ఏబిసి ఐడి నమోదు చేసుకోవాలి!!

- ఒక ప్రోగ్రామ్ నుండి మరొక ప్రోగ్రాంకు వెళ్లడానికి ఐడి తప్పనిసరి ■ సంబంధిత డాక్యుమెంట్లతో మీ సేవలో రిజిస్టర్ చేసుకోండి ■ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ స్టడీ సెంటర్ కోఆర్డినేటర్ డాక్టర్ జి.సుబ్బారావు




**పెద్దపల్లి/ గోదావరిఖని: డిసెంబర్ 12 (వార్తాప్రభ ప్రతినిధి)**ఏబిసి( అకాడమిక్ బ్యాంక్ ఆఫ్ క్రెడిట్స్ ) ఐడి నమోదు చేసుకోవాలి అని విద్యార్థినీ విద్యార్థులకు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ స్టడీ సెంటర్ కోఆర్డినేటర్ డాక్టర్ జి.సుబ్బారావు, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జై.కిషన్ ఓజా సూచించారు. ఈ మేరకు గురువారం పత్రికా ప్రకటనలో అంశంపై వివరాలను వెల్లడించారు. ఒక ప్రోగ్రామ్ నుండి మరొక ప్రోగ్రాంకు వెళ్లడానికి ఐడి తప్పనిసరి అని తెలిపారు. 2021, 2022, 2023 సంవత్సరాలలో ప్రవేశం పొందిన విద్యార్థులు అడ్మిషన్ నెంబర్, ఫోన్ నెంబర్, ఆధార్ కార్డు, పాన్ కార్డ్ డాక్యుమెంట్లతో అందుబాటులో ఉన్న మీ సేవ సెంటర్లలో ఈనెల 26వ తేదీలోపు రిజిస్టర్ చేసుకోవాలని పేర్కొన్నారు. లేనియెడల పై చదువులు చదవడానికి, ప్రభుత్వ ఉద్యోగాలను పొందడానికి ఆస్కారం ఉండదు అని స్పష్టం చేశారు.

# అంకితభావం, సమిష్టి కృషి లక్ష్యానికి మార్గం!!

- నిర్దేశిత బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకతతో సంస్థ మనుగడ
- రక్షణ సూత్రాలు పాటించడం ప్రధాన కర్తవ్యం
- సింగరేణి ఆర్జీ1 ఎస్ఓ టు జిఎం గోపాల్ సింగ్



**పెద్దపల్లి/ గోదావరిఖని: డిసెంబర్ 12 (వార్తాప్రభ ప్రతినిధి)**అంకితభావం, సమిష్టి కృషి లక్ష్యానికి మార్గం అని సింగరేణి ఆర్జీ1 ఎస్ఓ టు జిఎం గోపాల్ సింగ్ తెలిపారు. ఈ మేరకు గురువారం ఓపెన్ కాస్ట్ 5 ప్రాజెక్టునందు మల్టీ డిపార్ట్మెంట్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన అధికారి గోపాల్ సింగ్ అధికారులకు, ఉద్యోగులకు పలు అంశాలను వివరించారు. నిర్దేశిత బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకతతో సంస్థ మనుగడ సాధ్యం అని, రక్షణ సూత్రాలు పాటించడం ప్రధాన కర్తవ్యం అని తెలిపారు. మల్టీ డిపార్ట్మెంట్ టీం సమావేశం యొక్క ఉద్దేశమును సింగరేణి సంస్థ ఉత్పత్తి, ఉత్పాదకత, మిషనరీ పనితనం, ఉత్పత్తి వ్యయం అలాగే ఉద్యోగుల సంక్షేమ కొరకు సింగరేణి సంస్థ తీసుకుంటున్న కార్యక్రమాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా హాజరైన ఉద్యోగులందరికీ వివరించారు. ఈ సమావేశంలో ప్రాజెక్ట్ ఆఫీసర్, ఏజీఎం, ప్రాజెక్ట్ మేనేజర్, సంక్షేమ అధికారి, ఫిట్ సెక్రటరీ, అధిక సంఖ్యలో ఉద్యోగులు పాల్గొన్నారు.

## హరిహరపుత్ర అయ్యప్ప స్వామి మహా పడిపూజ మహోత్సవంలో పాల్గొన్న.. మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి,

**మేయర్ శాంతి కోటేష్ గౌడ్, డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్,**



**జవహర్ నగర్, డిసెంబర్, 12:(వార్తా ప్రభ)** జవహర్ నగర్ మున్సిపల్ పరిధిలోని కెసిఆర్ మార్కెట్ లో కార్పొరేటర్ జమాల్పూర్ నవీన్ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ అయ్యప్ప స్వామి మహా పడిపూజ మహోత్సవంలో మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి తో కలిసి పాల్గొన్నారు. పూజా కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్, కార్పొరేటర్లు శారద మనోహర్ రెడ్డి, కుతాడి శ్రీకాంత్, మాజీ సర్పంచ్ శంకర్ గౌడ్, బల్లి శ్రీనివాస్, మరియు స్థానికులు, భక్తులు పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

## వివాహ వేడుకలో పాల్గొన్న బిజెపి నేత వడ్డేపల్లి



**కూకట్ పల్లి,డిసెంబర్ 12 (వార్తాప్రభ):** కూకట్ పల్లి కి చెందిన ముత్యం వారి వివాహ వేడుకలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. జీడిమెట్ల షాపూర్ నగర్ లోని శుభం సెలబ్రేషన్స్ (ఫంక్షన్ హాల్) లో జరిగిన ముత్యం వెంకట్ రెడ్డి, కృష్ణకుమారి దంపతుల కూతురు ప్రియాంక రెడ్డి, అల్లుడు నాగ మహేశ్వర రెడ్డిల వివాహ వేడుకలో వారి ఆహ్వానం మేరకు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు వేడుకలో పాల్గొని నూతన వధూవరులను అభినందించి కలకాలం సుఖ సంతోషాలతో ఆనందంగా ఉండాలని ఆశీర్వదించారు.

# ఎడిటోరియల్

## టీడీపీలో కాపులు హ్యాపీయేనా ?

తెలుగుదేశం పార్టీలో కాపు నేతలు చాలా మంది ఉన్నారు. వారిలో ఎమ్మెల్యేలు అయిన వారు ఎక్కువగానే ఉన్నారు. ఇక సీనియర్ నేతల జాబితా కూడా పెద్దగానే కనిపిస్తోంది. మరి ఇంతమంది నేతలతో అలరారుతున్న టీడీపీలో కాపులు అంతా హ్యాపీయేనా అంటే అక్కడే కొత్త చర్చ మొదలవుతోంది. కాపు నేతలకు టీడీపీలో ప్రాధాన్యాత ఉన్నా మిత్రపక్షంగా జనసేన ఉండడంతో ఆ పార్టీకి పొత్తు ధర్మంలో పదవులు వరసగా వెళ్తున్నాయని అంటున్నారు. ఆ విధంగా చూస్తే టీడీపీలో కాపులకు దక్కాల్సిన సామాజిక వర్గ కోటా జనసేన ద్వారా భర్తీ అవుతోంది అని అంటున్నారు. అందువల్లనే చాలా మంది సీనియర్ నేతలకు మొదట ఎమ్మెల్యే టికెట్లు దక్కలేదని, తీరా వాటిని అధిగమించి ఎమ్మెల్యేలుగా టికెట్లు తెచ్చుకుని నెగ్గిన వారికి కూడా మంత్రి పదవులు లభించడం లెద్నీ చర్చ అయితే ఉంది. ఉత్తరాంధ్రాలో గంటా శ్రీనివాసరావు, కిమిడి కళా వెంకట్రావు, గోదావరి జిల్లాలలో నిమ్మకాయల చినరాజప్ప వంటి వారికి ఈ కారణంగానే పదవులు దక్కలేదని అంటున్నారు. చిత్రమేంటి అంటే వీరంతా 2014 నుంచి 2019 మధ్య కీలకమైన మంత్రి పదవులను అనుభవించారు. ఆనాడు జనసేన ఎన్నికల్లో పోటీ చేయలేదు. దాంతో కాపు కోటా టీడీపీలో పదిలంగా ఉంది. అది కచ్చితంగా దక్కించుకున్న బిగ్ షాట్స్ కి అధికారం చాలా సులువుగా అందింది అంటున్నారు. ఇక టీడీపీ అధినాయకత్వం ఆలోచనలు చూస్తే కనుక బీసీలు ఎటూ టీడీపీ వైపే దశాబ్దాల కాలంగా ఉన్నారని సొంత సామాజికవర్గంతో పాటు అగ్ర వర్ణాలు కూడా పార్టీకి ఓటు బ్యాంక్ అని భావిస్తోంది. ఇక మైనారిటీలలో దళితులలో వచ్చిన మార్పుతో 2024 ఎన్నికలో టీడీపీ బంపర్ విక్టరీ సాధించింది. మిత్రపక్షం అయిన జనసేన ద్వారా కాపులు కూడా తమ వైపే ఉన్నారు అన్న ధీమా కూడా ఉంది అని అంటున్నారు. అందుకే ఆ బలమైన కాపు సామాజిక వర్గం మద్దతుని మరింత పదిలం చేసుకునేందుకు జనసేనకు పదవుల విషయంలో ఎక్కడా తేడా రాకుండా చూసుకుంటోంది అని అంటున్నారు. ఈ విధంగా టీడీపీ ఆలోచించడం పార్టీ వరకూ బాగానే ఉన్నా టీడీపీలో కాపులకు మాత్రం పదవులు అందని పందు అవుతున్నాయని అంటున్నారు. అదే సమయంలో జనసేనలో ఉన్న కాపులకు మాత్రం బాగానే అవకాశాలు దక్కుతున్నాయని అంటున్నారు. ఏపీలో మంత్రి మండలిలో జనసేనకు నాగబాబుతో ఇచ్చే పదవితో కలుపుకుని నాలుగు కేబినెట్ బెర్తులు దక్కాయి. అందులో మూడు కాపులకే కేటాయించారు. ఇక జనసేనకు ఉన్న 21 మంది ఎమ్మెల్యేలలో కూడా ఎక్కువ మంది ఆ సామాజిక వర్గానికి చెందిన వారు ఉన్నారు. ఏకైక ఎమ్మెల్సీ కూడా వారికే దక్కింది. ఇలా లెక్కలేసుకుంటే జనసేనలోనే కాపులకు రాజకీయ ఉన్నతి అయితే కనిపిస్తోంది అన్న భావన ఉంది. ఇది మరింతగా బలపడితే మాత్రం వైసీపీ టీడీపీ అన్న తేడా లేకుండా అంతా జనసేన వైపు క్యూ కడతారు అని అంటున్నారు. ఇక టీడీపీ ఈ రోజున పొత్తు ధర్మం పేరుతో జనసేనకు పదవులు ఇస్తూ పోతోంది. సొంత పార్టీలో కాపులు అయితే దీని మీద అంతర్మధనం చెందుతున్నారు. ఇది ఇలాగే సాగితే జనసేన ఒక బలమైన సామాజిక వర్గానికి అండగా ఉంటూ కొండలా ఐదిగితే మాత్రం భవిష్యత్తులో టీడీపీకి కూడా అది ఇబ్బందే అని అంటున్నారు. అదే సమయంలో సాధారణంగా తమకు పదవులు దక్కే చోటనే ఎవరైనా రాజకీయం చేస్తారు. అలా టీడీపీలో ఉన్న బలమైన సామాజిక వర్గం కూడా జనసేన వైపు చూస్తే కనుక పసుపు పార్టీ వేసుకుంటున్న వ్యూహాలు కూడా బెడిసి కొట్టే ప్రమాదం ఉందని అంటున్నారు. ఉత్తరాంధ్రాలో కాపులు ఓసీలుగా బీసీలుగా అత్యధిక సంఖ్యలో ఉన్నారని వారికి టీడీపీ గతంలో పదవులు ఇచ్చేదని ఇపుడు ఆ ముచ్చట అయితే కనిపించడం లేదని అంటున్నారు. అసలు టోటల్ కూటమి ప్రభుత్వంలో ఉత్తరాంధ్రా నుంచి కాపు మంత్రులు ఒక్కరే ఉన్నారని గుర్తు చేస్తున్నారు. ఈ పరిస్థితి మారాలీ అంటే మిత్రులను గౌరవిస్తూనే టీడీపీ సొంత పార్టీ నేతలను కూడా కాపు కాసుకోవాల్సి ఉంటుందని అంటున్నారు.

## రాష్ట్ర ఎక్సైజ్ మరియు గనుల శాఖా మంత్రి కొల్లు రవీంద్ర ని పరామర్శించిన తెలుగుదేశం నాయకులు



**జగ్గయ్యపేట డిసెంబర్ 12 (వార్తప్రభ)**రాష్ట్ర ఎక్సైజ్ మరియు గనుల శాఖా మంత్రి కొల్లు రవీంద్ర సోదరుడు కొల్లు వెంకటరమణ బుధవారం రోజున స్వర్గస్తులైనారు. శుక్రవారం మధ్యాహ్నం వారి నివాసానికి వెళ్లి రవీంద్ర ని పరామర్శించి వారికి ధైర్యం చెప్పిన ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాజీ మంత్రి నెట్టెం రఘురామ్. ఈ కార్యక్రమంలో నూజివీడు నియోజకవర్గ రాష్ట్ర పరిశీలకులు గింజుపల్లి రమేష్, ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి తాళ్లూరి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## దేవుడు-జీవుడు



మహోన్నతుడు దేవుడు
వారి సృష్టి జీవుడు
భక్తితో పూజిస్తే
శక్తి నొసగు దయాళుడు
సర్వాన్ని గాంచువాడు
అనిశము కాచువాడు
నామాన్ని జపిస్తే
కనికరం చూపువాడు
ఆయుస్సునిచ్చువాడు
గర్వాన్ని అణచువాడు
విలువలతో బ్రతికితే
శుభములిచ్చువాడుజి
దేవునితో వైరము
నిప్పుతో చెలగాటము
పెట్టుకోకూడదుజి
నాశనము కాకూడదు

**-గద్వాల సోమన్న**
9966414580

## సమస్యలు పరిష్కారం దిశగా వెళ్తున్న తహాశీల్దార్



**కళ్యాణదుర్గం: డిసెంబరు 12 (వార్తా ప్రభ ప్రతినిధి)** కళ్యాణ దుర్గం తహాశీల్దార్ భాస్కర్ రెవెన్యూ సదస్సులలో సమస్యలు పరిస్కారం దిశగా దూసుకెళ్తున్నారు. మొన్న పాలవాయి గ్రామంలో రస్తా సమస్య అక్కడిక్కడకే పరిష్కారం చూపుతున్నారు. అందులో భాగంగా గురువారం కళ్యాణదుర్గం మండలం వర్లి గ్రామంలో రెవెన్యూ సదస్సులలో భాగంగా సర్వే నెంబరు 31, 32 మధ్య 40 ఏళ్లుగా ఉన్న రస్తా సమస్యను పొలం మీదకి వెళ్లి వెంటనే రస్తా చూపించారు. దీంతో ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## భారతీయ జనతా పార్టీ చిట్టినగర్ మండలం బూత్ అధ్యక్షుల ఏకగ్రీవంగా ఎన్నిక



**విజయవాడ పశ్చిమ డిసెంబర్ 12 :(వార్తా ప్రభ ప్రతినిధి)** భారతీయ జనతా పార్టీ చిట్టి నగర్ మండలం 46, 47, 48, డివిజన్ల ముఖ్యుల సమావేశం బాయన కనకదుర్గమ్మ కళ్యాణ మండపంలో గురువారం ఉదయం నిర్వహించారు. ఈ సమావేశం మండల అధ్యక్షులు దేవినా హరిప్రసాద్ సభాధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో ముందుగా శక్తి కేంద్రాల ఇన్చార్జిలుగా కొన్ని పేర్లు ప్రకటించి అనంతరం బూతు అధ్యక్షులను ఎన్నుకోవడం జరిగింది. 101 బూతు అధ్యక్షునిగా సుఖాసి సురేష్ ని ఎన్నుకోవడం జరిగింది 103వ బూతు అధ్యక్షునిగా



మీసాల దుర్గారావుని అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. వీరికి భారతీయ జనతా పార్టీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు అడ్డూరి శ్రీరామ్ ఓబీసీ మోర్చా రాష్ట్ర కోశాధికారి బలివాడ శివకుమార్ పట్నాయక్ ఇద్దరికీ శాలువాలతో అభినందించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు మాట్లాడుతూ అతి త్వరగా బూత్ కమిటీలను పూర్తిచేసుకుని బూత్ కమిటీలు అయిన వెంటనే మండల అధ్యక్షులను ఎన్నుకోవాలని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నాయకులు జిల్లా కోశాధికారి అవ్వారు బుల్లబ్బాయి, జిల్లా కార్యదర్శి వేరుకొండ ఉమాకాంత్, మహిళా మోర్చా అధ్యక్షురాలు ఎర్ర సునీత, స్వచ్ఛభారత్ కన్వీనర్ ఎర్ర రవి చౌదరి,ఎ అనిల్ , విజయ, ఎమ్ జేజి బాబు, పాపారావు, ఎస్ సత్యనారాయణ, కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు సమావేశ అనంతరం బూతు అధ్యక్షులను ఆ బూతుల్లో ఊరేగింపుగా తీసుకుని వెళ్లడం జరిగింది.

## నీ జ్ఞాపకాలను మరవలేకున్నాం...

- అంటూ పేదలకు అన్న దానం చేస్తున్న కళ్ళే నాగేశ్వరరావు కుటుంబ సభ్యులు
- కీర్తి శేషులు కళ్ళే లలిత ట్రస్ట్ సేవలు విస్తరిస్తాం
- కళ్ళే లలిత సేవా ట్రస్ట్ అధ్యక్షులు కళ్ళే నాగేశ్వరరావు



**విజయవాడ పశ్చిమ డిసెంబర్ 12 :(వార్తా ప్రభ ప్రతినిధి)**కీర్తి శేషులు కళ్ళే లలిత ట్రస్ట్ సేవలు విస్తరిస్తామని ట్రస్ట్ అధ్యక్షుడు కళ్ళే నాగేశ్వరరావు అన్నారు. అజిత్ సింగ్ నగర్ స్వర్గీయ కళ్ళే లలిత వీధిలో పేదలకు అన్నసమారాధన కార్యక్రమం గురువారం జరిగింది. ఈ కార్యక్రమంలో కళ్ళే లలిత ట్రస్ట్ డైరెక్టర్లు కళ్ళే సీతామహాలక్ష్మి ,జయదుర్గ,మేఘవాణి పాల్గొని స్వర్గీయ కళ్ళే లలిత చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ అధ్యక్షులు కళ్ళే నాగేశ్వరరావు పాల్గొని పేదలకు అన్నసమారాధన నిర్వహించారు. ఈ సందర్భంగా కళ్ళే నాగేశ్వరరావు మాట్లాడుతూ కీర్తి శేషులు కళ్ళే లలిత భౌతికంగా దూరమైన నాటి నుండి ప్రతి నెల 12వ తేదిన క్రమం తప్పకుండా గత 34నెలలు నుండి పేదలకు సింగ్ నగర్ ప్రాంతంలోని కళ్ళే లలిత వీధి వద్ద అన్నసమారాధన కార్యక్రమం నిర్వహిస్తున్నామని అన్నారు. తమకు కలిగిన ఆర్ధిక స్థోమత బట్టి పేదలకు, వరద బాధితులకు ఆహారాన్ని అందజేయడం జరిగిందని అన్నారు. కళ్ళే లలిత బ్రతికి ఉన్న రోజులలో పేదలకు అన్నసమారాధన చేయాలని తెలపడం జరిగిందని అందుకే ప్రతి నెల పేదలకు బోజనాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని కళ్ళే నాగేశ్వరరావు అన్నారు. రానున్న రోజులలో కళ్ళే లలిత ట్రస్ట్ సేవలు విస్తరిస్తానమని ట్రస్ట్ అధ్యక్షులు కళ్ళే నాగేశ్వరరావు అన్నారు. ట్రస్ట్ డైరెక్టర్ కళ్ళే సీతా మహాలక్ష్మి,జయదుర్గా,మేఘవాణి ముప్పూరి హరీష్, ఎమ్.జశ్విన్,జి. ధ్రువన్ స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో క్యాన్సర్ వ్యాధి నిర్ధారణ పరీక్షలు

- మహిళలకు ప్రత్యేక 222 ఓపి విభాగం
- ప్రతి మంగళ, గురువారాలలో క్యాన్సర్ రోగులకు సేవలు




**మచిలీపట్నం డిసెంబరు 12 (వార్తా ప్రభ ప్రతినిధి)**మచిలీపట్నం సర్వజన ఆసుపత్రిలో మహిళలకు ప్రత్యేకంగా ఆంకాలజీ సేవలను గురువారం నుండి ప్రారంభించారు అని మచిలీపట్నం సర్వజన ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ ఆశలత తెలిపారు. 30 సంవత్సరాలు దాటిన మహిళలకు ఉచితంగా క్యాన్సర్ ప్రాథమిక నిర్ధారణ పరీక్షలు చేసి సేవలు అందిస్తారు. రోగులు ప్రతి మంగళవారం, గురువారం క్యాన్సర్ ప్రాథమిక నిర్ధారణ సేవలు అందుబాటులో ఉంటాయని సర్వజన ఆసుపత్రి సూపర్డెంట్ తెలిపారు. ఈ సందర్భంగా



సూపర్డెంట్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం మహిళలకు ప్రాథమిక క్యాన్సర్ నిర్ధారణ సేవలు అందుబాటులోకి తీసుకువచ్చారని, దీనిలో భాగంగా మచిలీపట్నం జిల్లా సర్వజన ఆసుపత్రిలో 222 ఓపి విభాగాన్ని ప్రత్యేకంగా మహిళలకు గైనిక్ వార్డులో ఏర్పాటు చేశామని అన్నారు. కృష్ణాజిల్లా వ్యాప్తంగా శిక్షణ పొందిన సిబ్బంది మహిళలకు ప్రాథమిక క్యాన్సర్ నిర్ధారణ సేవలు అందిస్తారని అన్నారు. కృష్ణాజిల్లా గ్రామీణ, నగర ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆసుపత్రి సూపర్డెంట్ కోరారు. గతంలో క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు విజయవాడ ,గుంటూరులో మాత్రమే ఉండేవని ఇప్పుడు కృష్ణాజిల్లా ప్రజలకు మచిలీపట్నం సర్వజన ఆస్పత్రిలో అందుబాటులో ఉన్నాయన్నారు. క్యాన్సర్ నిర్ధారణ పరీక్షకు వచ్చిన రోగులకు కావలసిన ల్యాబ్ టెస్టులు, స్కానింగ్ లు క్యాన్సర్ నిపుణుల డాక్టర్ల పర్యవేక్షణలో పరీక్షలు జరుపుతారని, వ్యాధి నిర్ధారించిన అనంతరం రోగులకు చికిత్స అందిస్తామన్నారు. క్యాన్సర్ ను మహిళలు ప్రాథమిక స్థాయిలో వ్యాధిని గుర్తిస్తే వైద్యం అందించి వ్యాధిని నయం చేయవచ్చు అన్నారు. పూర్తిస్థాయిలో ప్రాథమిక నిర్ధారణ చేయడానికి మచిలీపట్నం సర్వజన ఆసుపత్రిలో పరికరాలను ప్రభుత్వం సమకూర్చిందన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సూపర్డెంట్ శ్రీనివాస్ రావు, భానుమూర్తి, భరత్ సింగ్ నాయక్, ఆర్ ఎం ఓ నిరంజన్, గైనిక్ నిపుణులు అనురాధ, తిరుపతి రుయా ఆసుపత్రి రిటైర్డ్ సూపర్డెంట్ భారతి, షేర్ ఇండియా రిప్రజెంటేటర్ ప్రశాంతి, నర్సింగ్ సూపర్డెంట్ ఆశాసజిని తదితరులు పాల్గొన్నారు.

## పశ్చిమ తెదేపా బీసీ సెల్ కమిటీ అధ్యక్షులు నమ్మి భాను ప్రకాష్ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు



**విజయవాడ పశ్చిమ డిసెంబర్ 12 (వార్తా ప్రభ ప్రతినిధి)**తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలతో ప్రతిష్టాత్మకంగా జరుగుతున్న టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా. విజయవాడ పశ్చిమ నియోజకవర్గం బీసీ సెల్ కమిటీ అధ్యక్షులు నమ్మి భాను ప్రకాష్ యాదవ్ ఆధ్వర్యంలో గురువారం చిట్టి నగర్ అమ్మవారి గుడి ఎదురు సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టిడిపి రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి ఎంఎస్ బేగ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు చేస్తున్న పాలనపై పూర్తి నమ్మకంతో ప్రజలంతా ఆకర్షితులై స్వచ్ఛందంగా వచ్చి సభ్యత్వం చేపించుకోవడానికి మక్కువ చూపిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమానికి బీసీ కమిటీ సభ్యులు బడుగు గణేషు,సత్యం, కంబాల దుర్గారావు, బురా కనకారావు, చిలక రాంబాబు, కానుళ్ల చంద్రశేఖర్, గోలి శ్రీను ఉప్పిడి రాము, ఉమామహేశ్వరరావు, చిట్లనాగబాబు, తమ్మిన శేఖర్, వివిధ హోదాలో ఉన్నటువంటి పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## యజమానికి సమాచారం అందించకుండా సరుకును తొలగించిన మున్సిపల్ సిబ్బంది

### స్టాక్ విలువ అక్షరాల 4 లక్షల రూపాయలు



**మచిలీపట్నం డిసెంబరు 12 (వార్తా ప్రభ ప్రతినిధి)**నాలుగు లక్షల విలువ చేసే వాటర్ బాటిల్స్, డ్రింకు బాటిల్స్ ను మున్సిపల్ చెత్త ట్రాక్టర్లో ఎక్కించి డంపింగ్ యార్డ్ లో పడేసిన మున్సిపల్ సిబ్బంది. మచిలీపట్నం పదో డివిజన్ కు చెందిన మున్సిపల్ సిబ్బంది ప్రసాద్ అను చిరు వ్యాపారస్తుడు సరుకును ఎవరి ప్రమేయం లేకుండా, పోలీసులకు సమాచారం ఇవ్వకుండా మున్సిపల్ చెత్త ట్రాక్టర్ల లో ఎక్కించి డంపింగ్ యార్డ్ లో పడేశారు. సేకరించిన వివరాలు ప్రకారం మచిలీపట్నం 10వ డివిజన్ సుకర్లాబాదుకు చెందిన ప్రసాద అనే వ్యక్తి మంచినీటి బాటిల్స్, డ్రింక్స్, చాక్లెట్లు, బిస్కెట్లు హోల్ సేల్ వ్యాపారం చేస్తున్నాడు. ఇటీవల కాలంలో ఆర్థిక బాధలు తట్టుకోలేక వేరే ఊరు వెళ్ళాడు. అయితే వ్యాపారం నిర్వహిస్తూ వెళ్లడంతో దాదాపు నాలుగు లక్షల స్టాక్ షాపులో ఉంది. చిరు వ్యాపారి ప్రసాద్ రెంట్ షాప్ యాజమానికి తెలియపరచకుండా వేరే ఊరు వెళ్లడం, ఎన్ని ఫోన్లు చేసిన సమాచారం ఇవ్వకపోవడంతో కోపంతో ప్రసాద్ కు ఎటువంటి సమాచారం ఇవ్వకుండా షాపును వేరే వ్యాపారానికి రెంటుకు ఇచ్చారు. రెంటుకు తీసుకున్న వ్యక్తి ఎటువంటి సమాచారం ఇవ్వకుండా పోలీసులకు, స్థానిక సచివాలయంలో తెలియపరచకుండా షాపులో ఉన్న నాలుగు లక్షల రూపాయల సరుకును మున్సిపల్ సిబ్బంది సహాయంతో షాపు నుండి తొలగించి డంపింగ్ యార్డ్ లో పడేశారు. సదరు విషయంలో మున్సిపల్ సిబ్బంది ప్రమేయం ఉండటంతో మున్సిపల్ సిబ్బందిపై స్థానికులు తీవ్ర విమర్శలు చేస్తున్నారు. స్టాక్ ఎవరిది ఎందుకు తొలగిస్తున్నారు అందించారు అనే ప్రశ్నలు కూడా వెయ్యకుండా స్టాక్ ను తొలగించి చిరు వ్యాపారస్తులకు అన్యాయం చేస్తున్నారు. సదరు విషయంపై పోలీసులకు సమాచారం అందించి, ప్రసాద్ కుటుంబ సభ్యులు బంధువులకు సమాచారం అందించి తొలగించి ఉంటే బాగుంటుందని స్థానికులు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

## గుత్తి దేవుడు సుబ్బయ్య జ్ఞాపకార్థం మాల ధారణ స్వాములకు కుమారుడు గుత్తి వెంకటరాజా అన్న ప్రసాద వితరణ





**కనిగిరి డిసెంబర్ 12 వార్తా ప్రభ ప్రతినిధి** కనిగిరి నియోజకవర్గం పామూరు పట్టణంలో వెలసి ఉన్న శ్రీ శ్రీ శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో గురువారం తండ్రి కీర్తిశేషులు గుత్తి దేవుడు సుబ్బయ్య జ్ఞాపకార్థం కుమారుడు గుత్తి వెంకటరాజా, తల్లి ఆది లక్ష్మమ్మ ధర్మపత్ని బుజ్జమ్మ , కుమార్తె కల్పన, అల్లుడు అశోక్, కుమారుడు అనిల్, కుమార్తె దివ్య మాల ధారణ స్వాములకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అయ్యప్ప స్వామి దేవస్థానం చైర్మన్ గా నిర్విరామంగా ఏడు సంవత్సరముల నుంచి అయ్యప్ప స్వామి సన్నిధిలో దేవస్థానానికి సేవ చేస్తూ, ఏడు సంవత్సరముల నుంచి విరాళాల సేకరణతో 60 రోజులు నిత్య అన్నదానం నిర్వహిస్తూ, అయ్యప్ప స్వామికి దాతల సహకారంతో 36 లక్షల రూపాయలతో బంగారు తొడుగు చేయించి అయ్యప్ప స్వామి దేవస్థానాన్ని అణువణువునా పరిరక్షిస్తూ నియోజకవర్గంలోనే అయ్యప్ప స్వామి దేవస్థానాన్ని అగ్రగామిగా నిలిపిన దేవస్థానం చైర్మన్లు గుత్తి వెంకటరాజా , కావిటి వెంకటసుబ్బయ్య లను గ్రామస్తులు విశేషంగా అభినందిస్తున్నారు. దేవస్థానం ప్రధాన అర్చకులు చిమట పట్టాభి స్వామి, కావిటి వెంకటసుబ్బయ్య, కంబాల రోశయ్య స్వామివారి చిత్రపటం, తీర్థ ప్రసాదాలు గుత్తి వెంకటరాజా, బుజ్జమ్మ దంపతులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ మాజీ డైరెక్టర్ నరసింగు సాంబశివరావు, దేవస్థానం కోశాధికారి రాచూరి సురేష్, ఓగూరి నరసింహారావు,వాయినేని వైట్ మాల్యాద్రి, కంబాల రోశయ్య, గుత్తి మల్లికార్జున రావు, గుత్తి బ్రదర్స్, అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.

## ఐక్య సెమీ క్రిస్మస్ వేడుక

### ఆహ్వానితులు ఆల్ ఇండియా క్రిస్టియన్ కౌన్సిల్ సభ్యులు

**మచిలీపట్నం డిసెంబరు 12 (వార్తా ప్రభ ప్రతినిధి)**మచిలీపట్నం కోనేరు సెంటర్లో డిసెంబర్ 15వ తేదీన బందరు, పెడన నియోజవర్గ క్రైస్తవులు అందరూ కలిసి జరుపుకునే ఐక్య సెమీ క్రిస్మస్ వేడుకకు క్రైస్తవులందరూ తరలివచ్చి కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా మచిలీపట్నం ఆల్ ఇండియా క్రిస్టియన్ కౌన్సిల్ కమిటీ సభ్యులు తెలిపారు. గురువారం హైని చర్చిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆల్ ఇండియా క్రిస్టియన్ కౌన్సిల్ సభ్యులు, బెరాక సంస్థ అధినేత అధినేత కిరణ్ పాల్ మాట్లాడుతూ మచిలీపట్నం కోనే సెంటర్లో 15వ తేదీన ఐక్య క్రిస్మస్ వేడుకలు నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బ్రదర్ జాన్ వెస్లీ అంతర్జాతీయ దైవ ప్రసంగీకులు పాల్గొంటారని తెలిపారు. ఐక్య సెమీ క్రిస్మస్ వేడుకలలో ఆకర్షణగా క్యాండిల్ లైట్ సర్వీస్, కేక్ కటింగ్, ఫైర్ వర్క్స్ ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సాంప్రదాయ ,సాంస్కృతులు తెలియపరిచేలా కోలాటం, తీన్మార్, ఏసుక్రీస్తు చరిత్ర తెలిపే విధంగా శకటాలను, ప్రత్యేక ఆకర్షణగా ఒంటెలను ఏర్పాటు చేశామని అన్నారు. బందరు, పెడన నియోజవర్గాలలోని దైవ వర్తమానికులు, దైవ సేవకులు, విశ్వాసులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా కోరారు.



# విజయవాడవెస్ట్ బైపాస్ పనులు 90శాతం పనులు పూర్తి అయ్యాయి..

■ మిగిలిన చోట్ల హైటెక్షన్ వైర్స్ లైన్స్ క్రాస్ చేయాలి..■ అలా క్రాస్ చేయాల్సిన చోట స్థలం ఇవ్వడానికి రైతులు సిద్ధంగా ఉన్నారు.. ■ రైతుల మీద కూటమి ప్రభుత్వం ఒత్తేడి తీసుకొని వస్తుంది. ■ రైతులను రెండు రోజులు పోలీస్ స్టేషన్ లో ఎందుకు పెట్టారు.. ■ ఎన్డీయే ప్రభుత్వం, అధికారులపై చూటిగా ప్రశ్నలు బాణాలు ఎక్కుపెట్టిన పోతిన మహేష్






**విజయవాడ పశ్చిమ డిసెంబర్ 12 :(వార్తా ప్రభ (ప్రతినిధి)**హైటెన్సన్ వైర్లు ఏర్పాటు కోసం జక్కంపూడి రైతుల పంట చేలల్లో ఎలాంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా ప్రభుత్వం పరంగా చట్టబద్ధత ప్రకారం జరగాల్సిన హై టెన్షన్ టవర్లు నిర్మాణం రైతులకు ఎలాంటి సమాచారం లేకుండా ప్రభుత్వం అధికారలు చేపట్టడాన్ని వ్యతిరేకిస్తూ గురువారం పోతిన వెంకట మహేష్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా.....విద్యుత్తు తీగల లైన్ మార్పు చేస్తున్నామని,ఏ రైతు పొలం పోతుందో కనీసం అధికారులు నోటిఫికేషన్ లేదా పేపర్ ప్రకటన ఇవ్వలేదు.రైతుల నుండి భూములు లాక్కొనాలనే ప్రయత్నం చాలా స్పష్టంగా కనిపిస్తుందని పోతిన వెంకట మహేష్ ఎన్డీయే కూటమి ప్రభుత్వం పై విరుచుకుపడ్డారు. గురువారం ఉదయం జక్కంపూడి రైతుల ఆందోళన కు ఆయన మద్దతు ప్రకటించారు.పాత లాంకో లైన్ లో నడపాలని, పాత లైన్ ఎత్తు పెంచాలని రైతులు కోరుతున్నారు..11 స్తంభాలు కాకుండా 4 స్తంభాలు అవసరం అయిన చోట వేయాలని రైతులు కోరుతున్నారు..రైతులతో అధికారులతో కమిటీ వేస్తామని కలెక్టర్ ప్రకటించారు.. కానీ ఇప్పటికి వేయలేదు..మెగా ఇంజనీరింగ్ కంపెనీకి కోట్ల రూపాయిల లబ్ది చేకూర్చడం, మూత పడిన లాంకో కి కోట్ల రూపాయల లబ్ది చేకూర్చడానికి అధికారులు ప్రయత్నం జరుగుతుందని పోతిన ఆరోపించారు.లాంకో లైన్ లు ఎందుకు మార్చుతున్నారు? సంస్థ లైన్ మార్చమని అడగడకపోయినా మార్చడానికి కారణం.. సూపర్ విజన్ కింద 45 లక్షలు ఇస్తారు. లైన్స్ షిఫ్టింగ్ చేస్తే విలువ లేని భూమికి వందల కోట్లు విలువ చేస్తుంది.. లాంకో గతంలో రిజిస్టర్ చేసుకొన్న స్థలాల వేల్యూ పెంచుకోవడం ఇందులో కుట్రని పోతిన అన్నారు.రైతుల పైన మెగా ఇంజనీరింగ్ సిబ్బంది దాడులు చేస్తారా..చట్టాన్ని అమలు చేయాల్సిన పోలీస్ కమిషనర్ చట్టానికి విరుద్ధం గా ఎలా పని చేస్తారు?చట్టం ప్రకారం వెళ్ళాలి.. చట్టాన్ని ఉల్లంఘించి వెళ్లడం సరైంది కాదు..స్థానిక ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ , మాజీ ఇరిగేషన్ మంత్రి దేవినేని ఉమా..స్థానిక ఎంపీ చిన్ని ఎందుకు స్పందించడం లేదని పోతిన ప్రశ్నించారు.ఎన్నికల్లో తిరిగిన నేతలు ఇప్పుడు ఎమ్ చేస్తున్నారు..పవన్ చెప్పిన గ్రామ సభలు బాగా జరిగాయని చెప్పిన జక్కంపూడి రైతుల పీక మీద కత్తి పెడుతున్నాం అని ఎందుకు చెప్పలేదన్నారు.ఈ లైన్ అప్రూవల్ లేదు కాబట్టి గ్రామ సభలో పెట్టలేదు..కలెక్టర్ రైతులతో కమిటీ వేయాలి..చర్చించి నిర్ణయం తీసుకోవాలి..రైతులు, ప్లాట్ యజమానులకు చంద్రబాబు న్యాయం చేయాలి.. పనులు అన్ని నిలుపుదల చేయాలి..రైతులకు న్యాయం చేయకుంటే నిరసన గళం విప్పుతాంమని పోతిన అన్నారు.

## సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్న శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య




**జగ్గయ్యపేట డిసెంబర్ 12 (వార్తప్రభ)**పట్టణంలో కాకాని నగర్, గాంధీ బొమ్మ సెంటర్లో పట్టణ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి మైనేని రాధాకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య పాల్గొని స్థానిక నాయకులు మరియు కార్యకర్తలతో సభ్యత్వము రిజిస్ట్రేషన్ చేయించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య గారు మాట్లాడుతూ టిడిపి సభ్యత్వం నమోదు అనేది ఒక బృహత్తర కార్యక్రమం అని అన్నారు.తెలుగుదేశం పార్టీలో సభ్యులుగా చేరడం ఒక వరంగా భావించాలని, బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం ఏర్పడినటువంటి తెలుగుదేశం పార్టీలో ప్రతి ఒక్కరూ సభ్యత్వం తీసుకొని భాగస్వామ్యం కావాలని కేవలం 100 రూపాయలతో సభ్యత్వం తీసుకోవడం ద్వారా ప్రమాదవశాత్తు మరణం సంభవిస్తే 10వేల రూపాయల మట్టి ఖర్చులకు, 5 లక్షల బీమా సౌకర్యమును కల్పించిన ఏకైక రాజకీయ పార్టీ తెలుగుదేశం పార్టీ అని అన్నారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానం నందు పవిత్రోత్సవాలు.

**జగ్గయ్యపేట డిసెంబర్ 12 (వార్తప్రభ)**మండలం తిరుమలగిరి గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానం నందు జరుగుచున్న పవిత్రోత్సవాల్లో భాగంగా 3వ రోజు పుణ్యాహం, అష్ట కళశ స్నపన, శ్రీ స్వామివారి అభిషేకములు పవిత్ర ఆరోవణ, ప్రధాన హెూమ0లు నిర్వహిoచడం జరిగినది. అనంతరం సాయంత్రం 6 గంటలకు శ్రీ స్వామివారి శాంతి కళ్యాణం, మహా శాంతి హెూమ0లు నిర్వహించబడినని ఆలయ ప్రధాన అర్చకులు రామకృష్ణమాచార్యులు, ఆలయ సహాయ కమిషనర్ మరియు కార్యనిర్వాహణ అధికారి ఎంకేటియన్ వరప్రసాద్ తెలియజేసినారు



## మంత్రి కొల్లు రవీంద్రను కలిసిన ఉమ్మడి కృష్ణా జిల్లా టీడీపీ నేతలు



**మచిలీపట్నం డిసెంబరు 12 (వార్తా ప్రభ ప్రతినిధి)** రాష్ట్ర గనులు భూగర్భ వనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర సోదరుడు కొల్లు వెంకట రమణ హఠాన్మరణంపై ఉమ్మడి కృష్ణా జిల్లా టీడీపీ నేతలు సంతాపం తెలిపారు. మచిలీపట్నంలో మంత్రి కొల్లు రవీంద్ర ఇంటివద్ద కొల్లు వెంకట రమణ పార్థివ దేహానికి నివాళులు అర్పించారు. సోదరుడి హఠాన్మరణంతో శోక సంద్రంలో ఉన్న మంత్రి కొల్లు రవీంద్రను. అవనిగడ్డ ఎమ్మెల్యే బుద్ధ ప్రసాద్, మాజీ ఎంపీ ప్రస్తుత ఏపీఎస్ ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు, పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్, గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము, పెనమలూరు ఎమ్మెల్యే బోడె ప్రసాద్, పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా, మాజీ మంత్రి దేవినేని ఉమా, గుడివాడమాజీ ఎమ్మెల్యే మరియు ఏపీ వేర్ హౌసింగ్ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు. మచిలీపట్నం జనసేన పార్టీ ఇంచార్జ్ బండి రామకృష్ణ, మంత్రి కొల్లు రవీంద్ర ఇంటికి వచ్చి తమ సంతాపం తెలిపారు. రామ లక్ష్మణుల్లా కలిసి మెలసి ఉన్న వారిలో ఒకరు దూరం కావడం తీరని లోటు అన్నారు.

## ఉచిత ఇసుకను తెలంగాణకి తరలిస్తున్న ఆరు తెలంగాణ వాహనాలను పట్టుకున్న యస్.ఐ సూర్య శ్రీనివాస్




**జగ్గయ్యపేట డిసెంబర్ 12 (వార్తప్రభ)** మండలం చిల్లకల్లు గ్రామం నేషనల్ హైవే 65 నుండి ప్రభుత్వ ఉచిత ఇసుక తెలంగాణ రాష్ట్రానికి తరలి వెళ్ళుతుందనేది పలువురు నుండి ఆరోపణలు వినిపిస్తున్నాయి.ప్రభుత్వ ఉచిత ఇసుక తెలంగాణ తరలి వెళ్ళుతుందన్న రోజు వారీ ప్రాచుర్యం జరుగు తుంది. దీనితో చిల్లకల్లు పోలీసు స్టేషన్ యస్.ఐ సూర్య శ్రీనివాస్ వాహనాల తనిఖీలో భాగంగా నేషనల్ హైవే సమీపంలో గల పెట్రోల్ బంకు వద్ద సుమారు ఉదయం 9 గంటల సమయంలో ఒవర్ లోడుతో వస్తున్న తెలంగాణ పేరుతో రిజిస్ట్రేషన్ కాబడిన లారీలను తనిఖీలు చేయగా,వాటిలో ఆరు లారీలలో ప్రభుత్వ ఉచిత ఇసుక వాహనాలను తరలిస్తున్నట్లు గుర్తించడం జరిగిందని ఆయన తెలియజేసారు.దీనితో వాటిని పట్టుకొని ఉన్నతాధికారుల సమాచారాన్ని అందించారని, వారి ఆదేశాల మేరకు కేసు నమోదు చేసి,వాటిని సీజ్ చేసిన్నట్లు తెలుస్తోంది.రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేద ప్రజల కోసం ప్రభుత్వ ఉచిత ఇసుకను అందించాలనే లక్ష్యాన్ని కొందరు తెలంగాణకి తరలిస్తూ,ప్రభుత్వ పెద్దల పేరు చెప్పుకుంటూ సొమ్ము చేసుకుంటున్నారనే వాదనలు ప్రజలు నుండి బలంగా వినిపిస్తున్నాయి.దీనితో ప్రభుత్వ ఉచిత ఇసుకను తెలంగాణ తరలిస్తున్న తెలంగాణ వాహనాలను పట్టుకోవడం పట్ల ప్రభుత్వాని పలువురు ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఇటువంటి వాటిని ప్రోత్సాహించకుండా, ప్రభుత్వానికి చెడ్డ పేరు తెస్తూ,అక్రమ ఉచిత ఇసుకను రాష్ట్ర సరిహద్దులను దాటిస్తున్న ఎంతటి వారినైన ఉపేక్షించకుండా కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని పలువురు ప్రజలు కోరుతున్నారు.

# పోయా మోసం..అంగట్లో కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలు??

■ మోసపోతున్న అమాయక ప్రజలు
■ యువకులు తస్మాత్ జాగ్రత్త



**మచిలీపట్నం డిసెంబరు 12 (వార్తా ప్రభ ప్రతినిధి)**మచిలీపట్నం బెల్ కంపెనీలో ఉద్యోగం ఐదు పదుల వయసు ఉన్న వ్యక్తిని కదిలించింది. సాధారణంగా కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాలకు యువకులు ఆకర్షితులై మధ్యవర్తుల చేతిలో డబ్బులు పోగొట్టుకొని మోసపోతుంటారు. అయితే కేంద్ర ప్రభుత్వ సంస్థ బెల్ కంపెనీలో ఉద్యోగం ఇప్పిస్తామంటూ వయసుతో సంబంధం లేదు అని చెప్పి ఓ వ్యక్తి దగ్గర నుండి దాదాపు పది లక్షల రూపాయలు డబ్బులు తీసుకుని ముగ్గురు వ్యక్తులు మోసానికి పాల్పడ్డారు. తీరా మోసపోయామని తెలుసుకొని ఆ వ్యక్తి లబోదిబోమంటున్నాడు.సేకరించిన వివరాల ప్రకారం మచిలీపట్నం చెందిన ఓ ప్రముఖ వ్యక్తి చిలకలపూడిలో నివాసం ఉంటున్నాడు. వయసు దాదాపు 5 పదులు చేరుకుంది. ప్రభుత్వ ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకునే వయస్సు దాటిపోయిన సరే అతనికి ప్రభుత్వం ఉద్యోగంపై వ్యామోహం తగ్గలేదు. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగిని చూసిన ఉద్యోగాల గురించి వార్తాపత్రికలలో చదివిన అతని ఒళ్ళు పులకరించిపోతుంది. ఇలాంటి ఉద్యోగం నాకు కూడా ఒకటి ఉంటే బాగుండు అనే చిన్నతనం నుంచి ఒక కోరిక తన మనసులో ఏ మూలనో దాగి ఉంది. ఈ కోరిక అతనికి దాదాపు పది లక్షల రూపాయల నష్టాన్ని కలిగించింది. ప్రభుత్వ ఉద్యోగాల వయస్సుపై అవగాహన లేకపోవడం, చెప్పిన మాటలు నమ్మటం అతని నైజం.కేంద్ర ప్రభుత్వ ఉద్యోగం పై చిన్నతనం నుంచి కోరిక పెంచుకున్నాడు. ఆ కోరికను ఆసరాగా తీసుకొని స్నేహితులు మోసానికి పాల్పడ్డారు. మచిలీపట్నం కేంద్ర ప్రభుత్వ రక్షణ సంస్థ బెల్ (భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్) కంపెనీ లో ఉద్యోగం ఇప్పిస్తానని ముగ్గురు వ్యక్తులు ఆ వ్యక్తికి మాయమాటలు చెప్పారు. ఆ ముగ్గురు వ్యక్తుల మాయమాటలు నమ్మిన ఆ వ్యక్తి దగ్గర నుండి దాదాపు పది లక్షలు కాజెయటానికి పన్నాగం పన్నారు. ఇది గమనించనీ ఆ వ్యక్తి ఆ ముగ్గురు వ్యక్తుల మాయమాటలకు మోసపోయాడు. కేంద్ర రక్షణ రంగ సంస్థ బెల్ కంపెనీ లో ఉద్యోగం ఇప్పిస్తామని దాదాపు పది లక్షల తీసుకొని అతనికి అపాయింట్మెంట్ లెటర్ కూడా ఇచ్చారు. ఈ అపాయింట్మెంట్ లెటర్ ఒరిజినల్ కి ఏ మాత్రం తగ్గేదిలే అన్నట్టు అచ్చుగుద్దినట్టు ఉండటం, ఈ ఐదు పదుల వయసు వ్యక్తి మోసపోవడానికి మొదటి కారణం. మోసం చేసిన ముగ్గురు వ్యక్తులలో మచిలీపట్నం కు ఉయ్యూరు కు హైదరాబాద్ కు చెందిన వారు కావడం విశేషం. బెల్ కంపెనీ లో ఉద్యోగం వచ్చిందని ఉన్నత అధికారులు సంతకాలతో రక్షణ రంగంలోని స్టాంపులతో అన్ని హంగులతో అపాయింట్మెంట్ లెటర్ ను ఐదు పదుల వయసు ఉన్న వ్యక్తికి ఇచ్చారు. ఆ లెటర్ తీసుకొని ఉద్యోగంలో జాయిన్ అవ్వడానికి ఒక మంచి రోజు ముహూర్తాన్ని ఖరారు చేసుకుని గుడికి వెళ్లి దేవుడికి దర్శించుకొని భార్యా, పిల్లలు, కుటుంబ సభ్యులతో సహా చుట్టుపక్కల బంధువులకు కూడా నాకు, కేంద్ర ప్రభుత్వ రక్షణ రంగా సంస్థ ఉద్యోగం వచ్చింది అని చెప్పుకొని బెల్ కంపెనీ కి వెళ్ళాడు. అక్కడున్న అధికారులు ఆ అపాయింట్మెంట్ లెటర్ చూసి ఫేక్ అని నిర్ధారించి తిరిగి పంపించేశారు.కేంద్ర ప్రభుత్వ ఉద్యోగం పై కోటి ఆశలు పెట్టుకున్న ఆయన నకిలీ అపాయింట్మెంట్ లెటర్ అని తెలుసుకున్నాక ఒక్కసారిగా అవాక్కయ్యారు. మోసపోయామని తెలుసుకొని సదరు విషయాన్ని కుటుంబ సభ్యులతో చెప్పి కన్నీరు మున్నీరుగా విలపించారు. ఒకవైపు డబ్బులు పోయి ఇంకో వైపు కుటుంబ సభ్యులలో పరువు పోయినంత పనైంది.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ కొంతమంది వ్యక్తులు ఇలా మోసానికి పాల్పడుతున్నారు. ఇలా అనేకమంది దగ్గర నుండి డబ్బులు తీసుకొని మోసం చేసినట్లు బాధితుడు వాపోతున్నాడు. డబ్బులు పోగొట్టుకొని ఆర్థికంగా నష్టపోయిన ఆ వ్యక్తి జరిగిన విషయాన్ని కృష్ణాజిల్లా ఎస్పీకి వివరిస్తూ ఆ ముగ్గురిపై ఫిర్యాదు చేశారు. యువకులు తస్మాత్ జాగ్రత్త ప్రభుత్వ ఉద్యోగాలకు నోటిఫికేషన్, పరీక్ష ,ఇంటర్వ్యూ ఉంటాయి. ప్రముఖ వార్తాపత్రికల్లో దరఖాస్తులు ప్రజల దగ్గర నుంచి స్వీకరిస్తున్నామంటూ నోటిఫికేషన్ ఇస్తారు. ప్రభుత్వ ఉద్యోగాలకు బ్యాక్ డోర్ అంటూ ఏమీ ఉండదు అని తెలుసుకోండి. కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలో ఉద్యోగం ఇప్పిస్తానని మోసం చేసిన వారిని అధికారులు కఠినంగా శిక్షించాలని ఇలాంటి మోసాలకు పాల్పడకుండా ఉద్యోగాల పట్ల యువకులలో అవగాహన కల్పించాలని ప్రజలు కోరుకుంటున్నారు.

## వసతుల్లో ఎటువంటి లోపం లేకుండా చూసుకోండి

### విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర





**విజయవాడ పశ్చిమ డిసెంబర్ 12 :(వార్తా ప్రభ ప్రతినిధి)** నేడు (శుక్రవారం) జరిగే స్వర్ణాంధ్ర విజన్ డాక్యుమెంట్ 2047 కార్యక్రమమును విజయవంతంగా నిర్వహించేందుకు విజయవాడ నగరపాలక సంస్థ వారి ఏర్పాట్లలో ఎటువంటి లోపం లేకుండా చూసుకోవాలని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు.గురువారం ఇందిరాగాంధీ మున్సిపల్ కార్పొరేషన్ స్టేడియంలో స్వర్ణాంధ్ర 2047 విజన్ డాక్యుమెంట్ కార్యక్రమం నిర్వహణ లో భాగంగా వివిధ శాఖల సమన్వయంతో జరుగుతున్న కార్యక్రమ ఏర్పాట్లలో కమిషనర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ కార్యక్రమంలో పాల్గొనే వారందరి కోసం విజయవాడ నగరపాలక సంస్థ వారు ఏర్పాటు చేసే త్రాగునీటి సరఫరా లో ఎటువంటి లోపం లేకుండా చూసుకోవాలని, తాత్కాలిక మరుగుదొడ్లను పరిశుభ్రంగా ఉండేటట్టు అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తుండాలని, కార్యక్రమం ఏర్పాట్లలో ఎటువంటి లోపం లేకుండా చూసుకోవాలి అని అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో చీఫ్ సిటీ ప్లానెట్ జి వి జి ఎస్ వి ప్రసాద్, ఇంచార్జి చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ సురేష్ బాబు, సూపరిండెంటింగ్ ఇంజనీర్ (వర్క్స్) పి. సత్యనారాయణ, అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ రామ కోటేశ్వరరావు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాస్, ఎస్టేట్ ఆఫీసర్ టి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## పి ఎస్ ఆర్, సి ఎమ్ ఆర్ ఇంజనీరింగ్ కళాశాల్లో కంప్యూటర్ సాక్షరతపై ప్రత్యేక కార్యక్రమం




**విజయవాడ పశ్చిమ డిసెంబర్ 12 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని పొట్టి శ్రీరాములు చలవాది మల్లిఖార్జున రావు కాలేజీ అఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ (అటానమస్) కళాశాలలోని మేనేజ్మెంట్ స్టడీస్ విభాగం ఆధ్వర్యంలో గురువారం మట్టా లాజరస్ మునిసిపల్ పాఠశాల, చిట్టినగర్, విజయవాడవిద్యార్థుల కోసం ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమం ద్వారా 4వ, 5వ, తరగతి విద్యార్థులకు కంప్యూటర్ సాక్షరతను అందించడం ప్రధాన లక్ష్యంగా పెట్టుకున్నారు. రెండవ సంవత్సరం ఎంబీఏ విద్యార్థులు మరియు అధ్యాపకులు ఎస్టీ.జరీనా బేగం, ఎస్. వరలక్ష్మి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.ఈ కార్యక్రమం ద్వారా చిన్నారులకు కంప్యూటర్ పునాది విషయాలపై అవగాహన కల్పించి, నేటిడిజిటల్ యుగంలో వారికి అవసరమైన పునాది సూత్రాలు నేర్పించారు. విద్యార్థుల సానుకూల స్పందన,ఉత్సాహం ఈ కార్యక్రమాన్ని మరింత విజయంవైపు నడిపించింది. కార్యక్రమంలో పాల్గొన్నవారు కళాశాలమేనేజ్మెంట్, ఫ్యాకల్టీ మెంబర్స్, మరియు విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమం సమర్థవంతంగాకొనసాగించడానికి తమ తోడ్పాటును అందించిన యెస్ క్లబ్ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.



## తిప్ప వాగు వంతెన నిర్మాణం మరిచిన కాకాణి

### జనసేన నాయకుడు బొబ్బేపల్లి సురేష్ నాయుడు

**పొదలకూరు డిసెంబరు 12 (వార్తాప్రభ)** మండలంలోని ఆల్తుర్తి నావురుపల్లి మధ్య వర్షాలు వస్తే రాకపోకలకు అంతరాయం కలిగే వాగుని పరిశీలించడం జరిగింది.మాజీ మంత్రి మాజీ శాసన సభ్యులు మైనింగ్ మాఫియా తిప్పలను అదృశ్యం చేసే అవినీతి పరుడు కాకాణి గోవర్ధన్ రెడ్డి సొంత మండలంలో పొదలకూరు నుంచి ఆల్తుర్తి మీదుగా నావురు పల్లిని కలుపుతూ అటు సంఘం ఆత్మకూరు ఇటు నెల్లూరుకు వెళ్లే రోడ్డు మార్గంలో వర్షాల సమయం లో వాగు రాకపోకలు ఆగిపోయే పరిస్థితి అటు రైతులకి ఇటు గ్రామస్తులకు ఎంతో ఇబ్బంది అయితే ఐదు సంవత్సరాల వైసిపి పాలనలో నా సొంత మండలం అని చెప్పుకునే గోవర్ధన్ రెడ్డి ఈ వాగు పైన వంతెన నిర్మాణం చేయాలని నీకు ఆలోచన రాలేదా లేక కనిపించలేదా అంటూ జనసేన నాయకులు బొబ్బేపల్లి సురేష్ నాయుడు ఆరోపించారు. కోట్ల రూపాయల ప్రజాధనాన్ని దోచుకుని కరోనా ప్యాలెస్ కట్టుకోవడం కాదు కనీసం ప్రజల అవస్థలు కూడా పట్టించుకోలేని స్థితిలో నువ్వు ఉండి నేడు కూటమి అభ్యర్థి అయిన సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి గురించి మీడియా సమావేశాలు పెట్టి మాట్లాడటం కాదు నీ సొంత మండలం అని చెప్పుకునే పొదలకూరు మండలంలో మీరు ఏమి అభివృద్ధి చేశారో చూపించమన్నారు. నేడు కూటమిలో భాగంగా ఈ వాగు పైన వంతెన నిర్మాణం చేయడంలో మా వంతు కృషి చేసి పొదలకూరు మండల ప్రజలకు గిఫ్టుగా ఇస్తాం అన్నారు.ఈ కార్యక్రమంలో పొదలకూరు మండల అధ్యక్షుడు అనిల్ నార దాసు రవి మందపల్లి ప్రవీణ్ బండి మనోజ్ కొమ్మల ప్రసాద్ నవీన్ మోహిత్ వంశీ శివ కృష్ణ మహేంద్ర మహి కిరణ్ రాజేష్ ఆనంద్ మధన్ తది తరులు పాల్గొన్నారు.





## ఖో ఖో విజేతలను అభినందించిన డాక్టర్ పి శ్రీనివాస్

**గుడివాడ, డిసెంబరు 12 (వార్తా ప్రభ ప్రతినిధి)** స్థానిక టిఎస్ఆర్ అండ్ యారా గవర్నమెంట్ డిగ్రీ కళాశాల పామూరు ఆధ్వర్యంలో కృష్ణ యూనివర్సిటీ ఇంటర్ కాలేజ్ గేట్ కోకో మెం టోర్నమెంట్ 2024 ౨ 25 రెండో రోజు, బుధవారం



ఏఎన్ఆర్ కళాశాల గుడివాడ క్రీడా మైదానంలో నిర్వహించినట్లు ఫిజికల్ డైరెక్టర్ వీర్ల గోపి తెలిపారు . ఈరోజు పోటీలలో పాల్గొన్న కళాశాలలో మరియు విజయం సాధించిన కళాశాలలు ప్రథమ స్థానం ఏఎన్ఆర్ కళాశాల గుడివాడ, ద్వితీయ స్థానం పివి సిద్ధార్థ కళాశాల విజయవాడ, తృతీయ స్థానం ఆంధ్ర లయోలా కాలేజీ విజయవాడ, నాలుగవ స్థానంలో ఎల్ హెచ్ ఆర్ గవర్నమెంట్ డిగ్రీ కళాశాల మైలవరం లు నిలిచాయి. ఈ కార్యక్రమాన్ని డా. పి శ్రీనివాస్, ప్రిన్సిపల్ టి ఎస్ ఆర్ అండ్ ఈ ఆర్ ఆర్ గవర్నమెంట్ డిగ్రీ కళాశాల పామర్రు వారు పాల్గొని విజేతలను అభినందించారు. ఇక్కడ సెలెక్ట్ అయిన క్రీడాకారులు కృష్ణ యూనివర్సిటీ తరపున సౌత్ జోన్ ఖో ఖో ఇంటర్ యూనివర్సిటీ టోర్నమెంట్ కాంపిటీషన్స్ ఈనెల 27 - 12 - 2024 నుంచి 31- 12- 2024 వరకు సెంట్రల్ యూనివర్సిటీ తమిళనాడులో జరుగునని పామర్రు టి.ఎస్.ఆర్ అండ్ ఈ ఆర్ ఆర్ గవర్నమెంట్ డిగ్రీ కళాశాల ఫిజికల్ డైరెక్టర్ పి శ్రీనివాస్ రావు తెలియజేశారు. తక్కువ సమయంలో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన జిల్లాలోని ఫిజికల్ డైరెక్టర్లను అభినందించి, సహకారం అందించిన కృష్ణ యూనివర్సిటీ అధికారులకు ధన్యవాదాలు తెలియజేశారు. చివరగా విజేతలకు అమౌంట్లను ప్రథమ, ద్వితీయ, తృతీయ, చతుర్థ బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఈయన కళాశాల మేనేజ్మెంట్, ప్రిన్సిపల్ స్టాప్ సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు.

## ఘనంగా టిడిపి టౌన్ అధ్యక్షులు సక్కురు ధనుంజయ రెడ్డి జన్మదిన వేడుకలు



**చంద్రగిరి : డిసెంబరు 12 (వార్తా ప్రభ ప్రతినిధి)**చంద్రగిరి పట్టణ అధ్యక్షులు సక్కురు ధనుంజయ రెడ్డి జన్మదిన వేడుకలు చంద్రగిరి పట్టణంలో ఘనంగా జరిగాయి. స్థానిక తొండవాడ సమీపంలోని నూతన ఫర్నిచర్ షాప్ ప్రారంభించడానికి విచ్చేసిన చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్ పులువర్తి నాని ధనంజయ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు . అనంతరం పార్టీ నాయకులతో కలిసి ఎమ్మెల్యే ధనుంజయ రెడ్డి కేక్ కట్ చేసి అభిమానుల మధ్య జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. అదేవిధంగా మండలంలోని పంచాయతీలలో ధనంజయ రెడ్డి అభిమానులు కేకులు కట్ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. సాయంత్రం చంద్రగిరి పట్టణ నడిబొడ్డులో మండలంలోని టిడిపి నాయకులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు మధ్య కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. అభిమానులు పెద్ద ఎత్తున బాణాసంచా పేల్చుతూ సంబరాలు జరుపుకున్నారు. అనంతరం పలువురు నాయకులు ,కార్యకర్తలు ధనంజయ రెడ్డిని ఘనంగా దుశాలవులతో, గజమాలతో సత్కరించారు. అనంతరం ధనుంజయ రెడ్డి మాట్లాడుతూ తన జన్మ దినోత్సవ వేడుకలను ఇంత ఘనంగా జరిపినందుకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు.

## గ్రూప్- 2 పరీక్షలను సాఫీ జరిగేలా చూడాలి

**ములుగు, డిసెంబరు 12 (వార్తా ప్రభ ప్రతినిధి)**డిసెంబర్15 మరియు 16 తేదీల్లో జరగనున్న టీజీపీఎస్సీ గ్రూప్ -2 పరీక్షలను సాఫీ జరిగేలా అందరూ సమిష్టిగా కృషిచేసి విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అధికారులకు ఆదేశించారు.గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరం లో టిజీపీఎస్సీ గ్రూప్-2 పరీక్షల నిర్వహణపై రీజినల్ కోఆర్డినేటర్స్, పోలీస్ నోడల్ ఆఫీసర్స్, చీఫ్ సూపరింటెండెంట్స్, డిఓ, ఫ్లైయింగ్ స్క్వాడ్స్, జాయింట్ రూట్ ఆఫీసర్స్ తో నిర్వహించిన ట్రైనింగ్ కమ్ కోఆర్డినేషన్ సమావేశంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 15, 16వ తేదీల్లో 2 సెషన్స్ లలో నిర్వహించు గ్రూప్ 2 పరీక్షలను సమిష్టిగా పనిచేసి విజయవంతం చేయాలన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద తగినంత పోలీసు సిబ్బందిని ఏర్పాటు చేయాలని, లా అండ్ ఆర్డర్ మెయింటైన్ చేయాలని, 144 సెక్షన్ అమలు చేయాలని, పరీక్ష జరుగు సమయంలో జిరాక్స్ కేంద్రాలను మూసివేయాలని, ట్రాఫిక్ వల్ల అభ్యర్థులకు ఇబ్బందులు కలగకుండా ట్రాఫిక్ క్లియర్ చేయాలని పోలీస్ శాఖను, పరిక్ష జరిగే సమయంలో నిరంతరాయంగా విద్యుత్తు సరఫరా అయ్యేలా చూడాలని, అభ్యర్థుల కోసం తగినన్ని బస్సులు ఏర్పాటు చేయాలని తెలిపారు.

## యువత చెడు అలవాట్లకు బానిస కాకుండా, ఆరోగ్యంపై దృష్టి వహించి కెరియర్ లో గొప్పగా ఎదగాలి

### ■ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్.




**శేరిలింగంపల్లి,డిసెంబర్ 12 (వార్తాప్రభ):**శేరిలింగంపల్లి చందానగర్ డివిజన్ లోగల పిజేఆర్ స్టేడియంలో సన్ షైన్ గ్లోబల్ స్కూల్ వారు నిర్వహించిన ఖేల్ మహోత్సవ్ 2024 కార్యక్రమానికి అడిషనల్ కమిషనర్ ఆఫ్ పోలీస్ కృష్ణ ప్రసాద్,మాజీ కౌన్సిలర్ వీరేశం గౌడ్,హెూప్ ఫౌండేషన్ ఛైర్మెన్ కొండా విజయ్,రాష్ట్ర యువజన నాయకులు రాగం అభిషేక్ యాదవ్ తో కలిసి ముఖ్య అతిధులుగా పాల్గొన్న శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్.అనంతరం ఒలింపిక్ జ్యోతి ని వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సన్ షైన్ గ్లోబల్ స్కూల్ విద్యార్థులు పలు పోటిల్లో గెలుపొందిన ప్రథమ,ద్వితీయ, తృతీయ విజేతలకు కార్పొరేటర్ మెడల్స్ వేసి షిల్డ్ లను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ మాట్లాడుతూ.. విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు ఎంతో అవసరమని అన్నారు. క్రీడలతో మానసిక ఉల్లాసంతో పాటు ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు.ఫిట్నెస్ పై అవగాహన కల్పిస్తూ చేపట్టిన "ఖేల్ మహోత్సవ్" లో పాల్గొనడం పట్ల సంతోషంగా ఉందని పేర్కొన్నారు.ఇందుకు ముందుకొచ్చిన నిర్వాహకులను అభినందించారు.యువత చెడు అలవాట్లకు బానిస కాకుండా ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి శేరిలింగంపల్లి,డిసెంబర్ 12 (వార్తాప్రభ):శేరిలింగంపల్లి చందానగర్ డివిజన్ లోగల పిజేఆర్ స్టేడియంలో సన్ షైన్ గ్లోబల్ స్కూల్ వారు నిర్వహించిన ఖేల్ మహోత్సవ్ 2024 కార్యక్రమానికి అడిషనల్ కమిషనర్ ఆఫ్ పోలీస్ కృష్ణ ప్రసాద్,మాజీ కౌన్సిలర్ వీరేశం గౌడ్,హెూప్ ఫౌండేషన్ ఛైర్మెన్ కొండా విజయ్,రాష్ట్ర యువజన నాయకులు రాగం అభిషేక్ యాదవ్ తో కలిసి ముఖ్య అతిధులుగా పాల్గొన్న శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్.అనంతరం ఒలింపిక్ జ్యోతి ని వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సన్ షైన్ గ్లోబల్ స్కూల్ విద్యార్థులు పలు పోటిల్లో గెలుపొందిన ప్రథమ,ద్వితీయ, తృతీయ విజేతలకు కార్పొరేటర్ మెడల్స్ వేసి షిల్డ్ లను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ మాట్లాడుతూ.. విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు ఎంతో అవసరమని అన్నారు. క్రీడలతో మానసిక ఉల్లాసంతో పాటు ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు.ఫిట్నెస్ పై అవగాహన కల్పిస్తూ చేపట్టిన "ఖేల్ మహోత్సవ్" లో పాల్గొనడం పట్ల సంతోషంగా ఉందని పేర్కొన్నారు.ఇందుకు ముందుకొచ్చిన నిర్వాహకులను అభినందించారు.యువత చెడు అలవాట్లకు బానిస కాకుండా ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి వహించాలని అన్నారు. శేరిలింగంపల్లి లోని అన్ని స్కూల్స్ ఇలాంటి స్పోర్ట్స్ మీట్ ను ఏర్పాటుచేసి ఉత్సాహంతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో సన్ షైన్ గ్లోబల్ స్కూల్ ఛైర్మెన్ పవన్ కుమార్, ప్రిన్సిపాల్ రాధిక,టీచర్స్ చిన్మయి, వాణి,ఉష, చంద్రశేఖర్,సరిత మరియు విద్యార్థులు వారి తల్లితండ్రులు తదితరులు పాల్గొన్నారు.వహించాలని అన్నారు. శేరిలింగంపల్లి లోని అన్ని స్కూల్స్ ఇలాంటి స్పోర్ట్స్ మీట్ ను ఏర్పాటుచేసి ఉత్సాహంతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో సన్ షైన్ గ్లోబల్ స్కూల్ ఛైర్మెన్ పవన్ కుమార్, ప్రిన్సిపాల్ రాధిక,టీచర్స్ చిన్మయి, వాణి,ఉష, చంద్రశేఖర్,సరిత మరియు విద్యార్థులు వారి తల్లితండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## మొక్కు తీర్చుకునేందుకు కాలినడకన తిరుమలకు బయల్దేరిన టిడిపి కార్యకర్తలు

**కావలిలో కలిసి సంఘీభావం తెలిపిన టిడిపి ఇబ్రహీంపట్నం మండల అధ్యక్షులు రామినేని రాజా**



**ఇబ్రహీంపట్నం డిసెంబర్ 12(వార్తా ప్రభ ప్రతినిధి):-** చంద్రబాబు ఎన్నికల్లో విజయం సాధించి ముఖ్యమంత్రి అయితే తిరుమల తిరుపతి కు కాలినడకన వస్తామని పార్టీ కార్యకర్తలు ఇబ్రహీంపట్నం కు చెందిన మాదల తిరుమలరావు మరియు లింగినేని అశోక్‌నల్లాని శివ మొక్కుకున్నారు. మెజార్టీ సాధించి చంద్రబాబు ముఖ్యమంత్రి అయి సాగిస్తున్న నేపథ్యంలో మొక్కు తీర్చుకునేందుకు కాలినడకన తిరుమల బయలుదేరారు. ఈ సందర్భంగా మార్గమధ్యంలో కావలి వద్ద వారిని కలిసి సంఘీభావం తెలిపారు ఇబ్రహీంపట్నం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు రామినేని రాజా. క్షేమంగా వెళ్లి మొక్కు తీర్చుకోవాలని, తెలుగుదేశం పార్టీ తరపున వారి అండగా ఉంటామని, యోగక్షేమాలు చూసుకుంటూ దిగ్విజయంగా యాత్ర పూర్తి చేయాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ములుగు సురేష్(చారి), ఆర్ భవాని ప్రసాద్,ఆర్ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 14 వ తేదినుండి నీటిసంఘం ఎన్నికలు

### కలువాయి తహశీల్దారు శ్యామ సుందరరాజ

**కలువాయి డిసెంబర్ 12 (వార్తాప్రభ)** శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కలువాయి మండలంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారు నీటి వినియోగదారుల సంఘములకు తేదీ : 14-12-2024 న ఎన్నికలు నిర్వహించదలచినారాని కలువాయి తహసిల్దారు తెలిపారు జిల్లా కలెక్టర్ వారు ఇచ్చిన నీటి వినియోగదారుల సంఘముల ఎన్నికల ప్రాంగణాల జాబితాను గ్రామ సచివాలయం మరియు తహసిల్దారు కార్యలయం నందు ప్రదర్శించడ మైనదని ఓటింగ్ లో పాల్గొనేవారు వారియొక్క పాస్ బుక్ జెరాక్స్ లేదా 1B మరియు ఆధార్ కార్డ్ లేదా ఏదైనా గుర్తింపు కార్డు తీసుకురావాలని తెలిపారు. ప్రాదేశిక నియోజకవర్గ సభ్యుడికి పోటీ దారులుగా వుండేందుకు వారియొక్క పాస్ బుక్ జెరాక్స్ లేదా 1B మరియు ఆధార్ కార్డ్ లేదా ఏదైనా గుర్తింపు కార్డు మరియు నీటి పన్ను మొత్తం కట్టినట్టుగా తహసిల్దార్ వద్ద నుండి తీసుకోవాలని పన్ను మొత్తం కట్టని రైతులు పోటీకి అనర్హులు అని తెలిపారు.

## ప్రతి రోజు వ్యాయామం, క్రీడలు మానవ జీవితంలో కీలకపాత్ర పోషిస్తాయి

**మంచిర్యాల డిసెంబర్ 12 (వార్తాప్రభ)** ప్రతి రోజు వ్యాయామం, క్రీడలు మానవ జీవితంలో కీలకపాత్ర పోషిస్తాయని, క్రీడలు విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తాయని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని కేంద్రీయ విద్యాలయంలో నిర్వహించిన వార్షిక క్రీడోత్సవాలకు కేంద్రీయ విద్యాలయం ప్రిన్సిపల్ జె.ప్రసాద్‌తో కలిసి హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతో పాటు క్రీడా రంగంలో రాణించాలని, ప్రభుత్వం విద్య, ఉపాధి రంగాలలో క్రీడల కోటాలో రిజర్వేషన్ కల్పించడం జరిగిందని తెలిపారు. క్రీడల వల్ల శారీరకంగా ధృఢంగా ఉండటంతో పాటు మానసిక ఉల్లాసం కలుగుతుందని, నాయకత్వ లక్షణాలు అలవడుతాయని, కలిసి పని చేయడం, గెలుపు-ఓటములను సమానంగా తీసుకోవడం తెలుస్తుందని తెలిపారు. వ్యక్తిగతంగా ప్రతి రంగంలో ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగడం అలవాటు అవుతుందని, ఆటలు ఆడటం వలన చదువులో ఏకాగ్రత, ఆత్మస్థైర్యం పెరుగుతుందని, ఉన్నత లక్ష్యాన్ని ఎన్నుకుని పట్టుదలతో సాధించవచ్చని తెలిపారు.

## అయ్యప్ప పడి పూజలో పాల్గొన్న కాంగ్రెస్ నేత జిల్లా గణేశ్ నేత



**కూకట్ పల్లి,డిసెంబర్ 12(వార్తాప్రభ):**శేరి లింగంపల్లి నియోజకవర్గం ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ ఆటో స్టాండ్ 40 ఫీట్ రోడ్డులో గల వెంకటరమణ గురుస్వామి 18 సంవత్సరాల కలశ పూజలో భాగంగా తన ఇంటి వద్ద పూజా కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది.వెంకట రమణ గురుస్వామి ఆహ్వాన మేరకు సీనియర్ నాయకులు జిల్లా గణేష్ నేత పూజా కార్యక్రమంలో పాల్గొనడం జరిగినది.ఈ కార్యక్రమంలో అయ్యప్ప భక్తులు కాలనీవాసులు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

## అమ్మవారి ఆశీస్సులు అందరిపై ఉండాలి-బి.జె.పి.నేత వంశీరెడ్డీ



**కూకట్ పల్లి,డిసెంబర్ 12(వార్తాప్రభ):**శ్రీ చౌడేశ్వరి మాత ఆశీస్సులతో ప్రజలందరు సుఖసంతోషాలతో జీవించాలని భారతీయ జనతా పార్టీ శేర్లింగంపల్లి నియోజకవర్గ సీనియర్ నాయకులు డాక్టర్ వంశీరెడ్డీ అన్నారు. వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోనీ బాగ్ అమీర్ లో యాదవ సంఘం ఆధ్వర్యంలో నిర్మించిన శ్రీ చౌడేశ్వరి ఆలయ విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో పాల్గోని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు శాలువాతో సన్మానించారు. అనంతరం మాట్లాడుతూ.. ఆలయ అభివృద్ధికీ తమ సహకారం ఎప్పుడు ఉంటుందని, అమ్మవారి కరుణ కటాక్షలు అందరిపై ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భత్తుల మల్లేష్ యాదవ్, కూకట్పల్లి యాదవ్ సంఘం అధ్యక్షులు గండి మల్లేష్ యాదవ్, బత్తుల పాండు, ప్రవీణ్ యాదవ్ ప్రభాకర్ గౌడ్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## జవహర్ నగర్ లో సీఎం కప్ ఆటల పోటీలను ప్రారంభించిన మేయర్ శాంతి కోటేష్ గౌడ్

### -డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్,



**జవహర్ నగర్, డిసెంబర్, 12:(వార్తా ప్రభ)**పల్లెల నుండి ప్రపంచ స్థాయి వరకు..గ్రామీణ ప్రాంతాల నుండి ఉన్నత స్థాయి వరకు క్రీడల్లో ఎదగాలని ఒక మంచి సంకల్పంతో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చీఫ్ మినిస్టర్ కప్ లాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. గురువారంజవహర్ నగర్ మున్సిపల్ పరిధిలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ శాంతి కోటేష్ గౌడ్, డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ ప్రారంభించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కమీషనర్ ప్రవీణ్ రెడ్డి, తహసిల్దార్ సుచరిత, సబ్ ఇన్స్పెక్టర్ రాము, మున్సిపల్ అధికారులు, మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## హెర్బల్స్ లో విలువ ఆధారిత ఉత్పత్తుల పై ఒక రోజు శిక్షణ



**జగ్గయ్యపేట డిసెంబర్ 12 (వార్తప్రభ)**మండలం గంద్రాయి గ్రామం లో కృషి విజ్ఞాన కేంద్రం, గరికపాడు ఆధ్వర్యంలో ఆత్మ వారి సౌజన్యము తో హెర్బల్స్ లో విలువ ఆధారిత ఉత్పత్తుల పై ఒక రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్బంగా కృషి విజ్ఞాన్ కేంద్రం, గరికపాడు గృహ విజ్ఞాన శాస్త్రం శాస్త్రవేత డా. ఆర్. ప్రభావతి కరివేపాకు పొడి, సుండిపిండి మరియు గోరింటాకు పొడి ఇవి ప్రస్తుత పరిస్థితుల లో కమర్షియల్ గా ఎంతో ప్రాధన్యత సంతరించుకొంది. వీటి తయారీ చెప్పడం వలన యువత మరియు మహిళలు కొంత ఆదాయని సమాకుర్చుకో వచ్చు అని తెలిపారు. ఈ ఉత్పత్తులకు మార్కెట్లో చాలా డిమాండ్ ఉండటం ఒక చక్కటి కుటిరా పరిశ్రమ గా స్వీకరించవచ్చు అన్నారు. ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచి కె. లూర్ధమేరీ, ఐ. సి. డి. ఎస్ సూపర్ వైజర్ పి. శారదా మరియు అంగన్వాడీ టీచర్స్, వర్కర్లు పాల్గొనడం జరిగింది.

## సంక్షేమ వసతి గృహాలు రెసిడెన్షియల్ కెజిబివి పాఠశాలల్లో నూతన డైట్ కార్యక్రమాన్ని పండుగలా నిర్వహించాలి

**ములుగు,డిసెంబరు 12 (వార్తా ప్రభ ప్రతినిధి)** జిల్లాలోని అన్ని సంక్షేమ వసతి గృహాలు,రెసిడెన్షియల్, కెజిబివి పాఠశాలల్లో ఈనెల 14వ తేదీన నూతన డైట్ కార్యక్రమాన్ని పండుగ వాతావరణంలో నిర్వహించాలనీ జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తెలిపారు. గురువారం కలెక్టరేట్ సమావేశ వేశ మందిరం లో గురుకుల హాస్టల్ విద్యార్థుల కోసం ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలపై వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ, కెజిబివి, రెసిడెన్షియల్ పాఠశాలల విద్యార్థులకు డైట్ చార్జీలు పెంచిన నేపథ్యంలో ఈ నెల 14వ తేదీన జిల్లాలోని 84 వసతి గృహాల్లో నూతన డైట్ కార్యక్రమాన్ని ప్రారంభించాలన్న ప్రభుత్వ ఆదేశాల మేరకు అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ప్రభుత్వం గురుకుల హాస్టల్ విద్యార్థులకు 40 శాతం డైట్ చార్జీలను పెంచిందన్నారు.

## యానాది కుటుంబాల జీవన ప్రమాణాలు మెరుగు పరిచేందుకు కృషి.

**నిరుపేద యానాది మత్స్యకారులకు రూ.50 లక్షలు విలువైన పడవలు, ఐస్ బాక్సులు, వేట సామాగ్రి అందచేత.**



**నాగాయలంక: అవనిగడ్డ: డిసెంబర్ 12(వార్తాప్రభ ప్రతినిధి)**వేటపై ఆధారపడి జీవించే యానాది కుటుంబాలు జీవన ప్రమాణాలు మెరుగు పరిచేందుకు కృషి చేస్తున్నట్లు అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు. గురువారం నాగాయలంక శ్రీరామ పాద క్షేత్రం ఫుడ్ కోర్టు వద్ద కోడూరు, నాగాయలంక మండలాలకు చెందిన 80 నిరుపేద యానాది మత్స్యకార కుటుంబాల వారికి నాబార్డ్ ట్రైబల్ డెవలప్మెంట్ ఫండ్స్ (టీడీఎఫ్) ద్వారా ప్రజా ప్రగతి సేవా సంస్థ అధ్యక్షులు పరుచూరి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో రూ.50 లక్షలు విలువైన పడవలు, ఐస్ బాక్సులు, వేట సామాగ్రి అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ మాట్లాడుతూ ఎలాంటి వేట సామాగ్రి లేక అనేక కష్టాలు పడుతూ మడ అడవుల్లో వేట సాగిస్తున్న యానాది మత్స్యకారులకు సాధారణ మత్స్యకారుల్లా పడవలు, ఐస్ బాక్సులు, వలలు, ఇతర సామాగ్రి సమకూర్చి వారి జీవితాలు మెరుగు పరిచేందుకు నాబార్డ్ టీడీఎఫ్ నిధులతో ప్రజా ప్రగతి సేవా సంస్థ సమకూర్చిన సహాయం ఉపకరిస్తుందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి తాను యానాది కుటుంబాలు నివసించే ప్రాంతాల్లో మౌళిక సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు తెలిపారు. ఇప్పటికే నియోజకవర్గంలోని అన్ని యానాది కాలనీలకు సీసీ రోడ్లు మంజూరు చేసి నిర్మిస్తున్నట్లు తెలిపారు. దాతలు, స్వచ్ఛంద సంస్థల సహకారంతో వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం చేయిస్తామన్నారు. స్ట్రీట్ లైట్లు లేని ప్రాంతాలు గుర్తించి చర్యలు చేపట్టినట్లు తెలిపారు. స్వంత స్థలాలు ఉన్న వారికి పక్కా గృహాలు మంజూరు చేస్తామన్నారు. స్థలం లేని వారికి ప్రభుత్వ పాలసీ రాగానే ప్లాట్లు మంజూరు చేస్తామన్నారు. ప్రభుత్వ సహాయానికి తోడు స్వచంద సంస్థల సహకారం జోడించి పక్కా గృహాలు కట్టుకునేందుకు సహకారం అందిస్తామన్నారు. ఇప్పటికీ ఆధార్ కార్డులు, రేషన్ కార్డులు, బర్త్ సర్టిఫికెట్లు లేని వారి జాబితా తనకు అందిస్తే అధికారులతో మాట్లాడి వాటిని సమకూర్చుతామన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుకునేందుకు కీలకమైన ఆధార్ కార్డు, రేషన్ కార్డు ప్రతి యానాది కుటుంబానికి అందేలా చూస్తామన్నారు. ప్రధానంగా నిరుపేద యానాది మత్స్యకారులు ఇప్పటికైనా విద్యపై దృష్టి పెట్టి తమ బిడ్డలను చదివించాలని సూచించారు. విద్యతోనే జీవన ప్రమాణాల్లో శాశ్వతమైన మార్పు ఆశించటం సాధ్యం అన్నారు.కూటమి ప్రభుత్వంలోను, గతంలో తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలోనూ యానాదులకు మేలు చేసేలా అనేక కార్యక్రమాలు, ఇళ్ల నిర్మాణాలు, దాతల సహాయాలు, తదితర కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. సునామి సమయంలో నష్టపోయిన యానాదులకు అండగా నిలిచినట్లు తెలిపారు. కార్యక్రమంలో మత్స్య శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ప్రతిభ, ఏపీ సంప్రదాయ మత్స్యకారుల సేవా సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లకనం నాగాంజనేయులు, మత్స్యకార సొసైటీ డైరెక్టర్ కర్రి కృష్ణమూర్తి, యానాది సంఘ నాయకులు నక్కా విజయ్ బాబు, శ్రీనివాసరావు, శ్రీరామపాదక్షేత్రం చైర్మన్ ఆలూరి శ్రీనివాసరావు, తలశిల రఘుశేఖర్ పాల్గొన్నారు.

# మంత్రి కొల్లు సోదరుడు వెంకటరమణ మృతికి ఎమ్మెల్యే వెనిగండ్ల రాము సంతాపం..

● వెంకటరమణ భౌతికకాయానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే రాము.. సోదరుడు మంత్రి రవీంద్ర కుటుంబంలో తీవ్ర విషాదం తనను కలిసి వేసింది : ఎమ్మెల్యే రాము ఆవేదన..



**గుడివాడ,డిసెంబర్ 12 (వార్తాప్రభ) :** మంత్రి కొల్లు రవీంద్ర సోదరుడు కొల్లు వెంకట రమణ (64) హఠాన్మరణంపై గుడివాడ ఎమ్మెల్యే దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. వెంకటరమణ మృతికి ఎమ్మెల్యే రాము సంతాపం తెలిపారు. మచిలీపట్నంలోని స్వగృహంలో వెంకటరమణ భౌతిక కాయానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే వెనిగండ్ల రాము.. మంత్రి రవీంద్రకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ సందర్భంగా కూటమి నాయకులతో కలిసి మంత్రి రవీంద్రతో ఎమ్మెల్యే రాము కొద్దిసేపు మాట్లాడుతూ మనోధైర్యం చెప్పారు. మంత్రి రవీంద్ర కుటుంబంలో విషాదం తనను కలచి వేసిందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము అన్నారు. తనకు సోదర సమానుడైన మంత్రి రవీంద్ర కుటుంబంలో ఇది తీవ్ర విషాదమని.. వెంకటరమణ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని దేవున్ని ప్రార్థిస్తున్నట్లు ఎమ్మెల్యే రాము పేర్కొన్నారు. వెంకటరమణ కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యం కల్పించాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము భగవంతుని కోరుకున్నారు. ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావు, మాజీ మంత్రి దేవినేని ఉమా, పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్, పెనమలూరు ఎమ్మెల్యే బోడె ప్రసాద్ తదితర కూటమి నేతలు దివంగత వెంకటరమణ భౌతికకాయానికి నివాళులర్పించిన వారిలో ఉన్నారు.

# పోలీసుల అదుపులో అపహరణకు గురైన బాలిక..



**గుడివాడ,డిసెంబర్ 12 (వార్తాప్రభ) :** పట్టణంలో ఈ నెల 7న అదృశ్యమైన బాలిక గుడివాడ టూటౌన్ పోలీసు స్టేషన్కు బుధవారం రాత్రి చేరుకుంది. ఈ కేసులో నిందితుడు మరీదు రాహుల్ పై టూటౌన్ పోలీసులు తీవ్ర ఒత్తిడి తేవడంతో బాలికను తీసు కొచ్చాడని తెలిసింది. రాహుల్ కూడా పోలీసుల అదుపులో ఉన్నట్లు తెలుస్తోంది. కానీ పోలీసులు దీనిపై స్పష్టత ఇవ్వక పోవడంతో బాలిక బంధువులు టూటౌన్ వద్దకు చేరి ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**గాలించారిలా...? :** బాలిక అదృశ్యంకాగానే సీఐ నాగ ప్రసాద్ నేతృత్వంలో రెండు బృందాలు గాలింపు చర్యలు చేపట్టాయి. కానీ రాహుల్ ఫోన్ స్విచాఫ్ కావడం, ఆ తర్వాత హైదరాబాద్లో కొత్త సిమ్ కార్డు వినియోగించడంతో వారికి సరైన ఆధారాలు దొరకలేదు. అనంతరం శ్రీశైలం, గోవా తదితర ప్రాంతాల్లో తిరుగుతుండగా పోలీసులు నిందితుడి పాత ఫోన్ ఐఎంఈఐ సంఖ్య ద్వారా కొత్త సిమ్ నంబర్ గుర్తించారు. లొకేషన్ ఆధారంగా అతని కదలికలపై ఆరా తీసి వెంటనే బాలికను అప్పగించకపోతే తదుపరి చర్యలు చాలా ఘోరంగా ఉంటాయని హెచ్చరించినట్లు తెలిసింది. దీంతో గత్యంతరం లేక రాహుల్ బాలికను విజయవాడ నుంచి ఆటోలో గుడివాడకు పంపిస్తున్నట్లు తెలుసుకొని పోలీసులు ఆమె జాడ కనుగొని స్టేషన్కు తరలించారు. రాహుల్ ను కూడా హనుమాన్ జంక్షన్ ప్రాంతంలో అదుపులోకి తీసుకున్నారని వినికిడి. వెంటనే బాలికను తాహసీల్దారు కోర్టులో హాజరు పర్చగా తాహసీల్దారు వి.రామకోటేశ్వరరావు బాలిక నుంచి వివరాలు సేకరిస్తున్నారు.

**రాహుల్ బెదిరిస్తున్నాడు.. :** రాహుల్ బుధవారం తనకు ఫోన్ చేసి మమ్మల్ని అల్లరి చేస్తారా అని బెదిరించాడు. సీఐ మన అపార్టుమెంటుకు ఎందుకొచ్చారు? కేసులు ఎందుకు పెట్టారు? మీ వ్యవహారం చూస్తానన్నాడు. అతడిపై పోక్సో చట్టం కింద కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసు కోవాలి. మా కుమార్తె భవిత ఏమిటో చెప్పాలి. **-బాలిక తల్లి**

# రోటరీ క్లబ్ ఆఫ్ గుడివాడ వారిచే మెరిట్ విద్యార్థినికి స్కాలర్షిప్..



**గుడివాడ,డిసెంబర్ 12 (వార్తాప్రభ) :** విజయవాడ, సిద్ధార్థ మహిళా కళాశాలలో ఇంటర్ రెండవ సంవత్సరం చదువుతున్న ఎన్.నవ్య శ్రీ అనే తండ్రి లేని పేద విద్యార్థినికి కాలేజీ ఫీజు నిమిత్తం రు.21,000/- అవసరమని గుడివాడ రోటరీ క్లబ్ ని సంప్రదించగా, స్పందించిన సభ్యులు స్కాలర్షిప్ నిమిత్తం రు.21,000/- లు సహాయం చేయడం జరిగింది. ఈ మొత్తాన్ని, గురువారం జరిగిన క్లబ్ వీక్లీ మీటింగ్ లో పాపతల్లి ఎన్.జ్యోతికి, క్లబ్ బేసిక్ ఎడ్యుకేషన్ అండ్ లిటరసీ చైర్ రొ. కె.వెంకటేశ్వరరావు చేతుల మీదుగా అందించడం జరిగింది. ఈ సందర్భంగా రోటరీ క్లబ్ అధ్యక్షుడు టి.ఎన్.రాజశేఖర్ మాట్లాడుతూ బాగా మెరిట్ తో చదువుకుంటున్న పేద విద్యార్థులకు రోటరీ క్లబ్ ఎల్లప్పుడూ వెన్నంటి సహాయం అందిస్తూ ఉండటానికి ముందుంటుందని తెలియజేస్తూ సహాయం అందుకున్న విద్యార్థిని అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి జి.కిరణ్ బాబు, ట్రెజరర్ నరహరిశెట్టి ప్రసాద్, క్లబ్ పోలియో చైర్ ఎ. సుబ్రహ్మణ్యేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు మేలు చేయటమే ఎన్డీయే ప్రభుత్వ లక్ష్యం

● గత వైసీపీ పాలనలో రైతులకు చేసిందేమి లేదు

● రెవిన్యూ సదస్సులో గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల





**గిద్దలూరు, డిసెంబర్ 12 (వార్తాప్రభ) :** రైతులకు మేలు చేయడమే ఎన్డీయే ప్రభుత్వ లక్ష్యమని గత గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి పేర్కొన్నారు. గిద్దలూరు మండలం కృష్ణంశెట్టిపల్లె గ్రామంలో జరిగిన రెవిన్యూ సదస్సులో పాల్గొన్న ఎమ్మెల్యే అశోక్ రెడ్డి మాట్లాడుతూ గత వైసీపీ పాలనలో రైతులకు చేసిందేమి లేదని ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్, మోటార్లకు మీటర్లు బిగించి రైతులను నయవంచన చేశారన్నారు. నాడు రైతులు పడ్డ కష్టాలను పరిష్కారం చేసేందుకు సీఎం చంద్రబాబు , డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ రెవిన్యూ సదస్సులను శ్రీకారం చుట్టారని, ప్రతి ఒక్కరూ తమ సమస్యలను అర్జీ రూపంలో అందచేస్తే వాటిని పరిష్కారం చేస్తామన్నారు. అనంతరం ప్రజల నుంచి ఇచ్చిన అర్జీలు తీసుకొని వాటిని పరిష్కారం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ఎలిజబెత్, మాజీ ఎంపీటీసీ పాలుగుళ్ల ప్రతాప్ రెడ్డి, మండల తహసీల్దార్ ఆంజనేయ రెడ్డి, మాజీ సర్పంచ్ దప్పిలి భాస్కర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు మార్తాల సుబ్బారెడ్డి మరియు నాయకులు అధికారులు ప్రజలు పాల్గొన్నారు..

# అమరావతి ప్రజా రాజధాని - కలెక్టర్ల సదస్సులో చంద్రబాబు

**అమరావతి,డిసెంబర్ 12 (వార్తాప్రభ) :** అమరావతి రాజధాని నిర్మాణంపై సమీక్షలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ .. అమరావతి అనేది ప్రజా రాజధాని.. అలాగే యువతకు ఉపాధి కల్పించే రాజధాని అలాగే విశాఖ, తిరుపతి, అమరావతి నగరాలపై ప్రత్యేక ఫోకస్ ఉంటుంది. నైపుణ్యాభివృద్ధి శిక్షణపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి. ఈ ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలను కల్పించే లక్ష్యంతో పనిచేస్తున్నాం. ఒక కుటుంబం ఒక ఎంట్రప్రెన్యూర్ అనేది అమలు కావాలి. పలు నాలెడ్జ్ ఎకానమీ యూనివర్సిటీలు ఇక్కడకు వస్తున్నాయి. ప్రపంచంలోని టాప్ 10 విశ్వ విద్యాలయాలు, టాప్ 10 ఆసుపత్రులు ఇక్కడకు రానున్నాయి.

**అమరావతి రాజధాని నిర్మాణ పనులపై ప్రెజెంటేషన్ - కె. భాస్కర్ - సిఆర్డిఏ కమిషనర్**

అమరావతి రాజధాని పనులు పునఃప్రారంభానికి రూ. 20,500 కోట్ల సీఆర్డీఏ అథారిటీ ద్వారా

# స్టార్టప్ ఫండింగ్ అవసరం -బూట్స్ట్రాపింగ్ నుండి వెంచర్ కాపిటల్ వరకు...



**గుడివాడ,డిసెంబర్ 12 (వార్తాప్రభ) :** స్థానిక అక్కినేని నాగేశ్వర రావు కళాశాలలో ఎం.బి.ఎ. డిపార్టుమెంటు, ఎంట్రెప్రెన్యూర్ సెల్ ల ఆధ్వర్యంలో స్టార్టప్ ఫండింగ్ అవసరం - బూట్ స్ట్రాపింగ్ నుండి వెంచర్ కాపిటల్ వరకు అనే అంశం మీద అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఉపన్యాసకులుగా విచ్చేసిన గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కాలేజీ, బిజినెస్ అండ్ మేనేజ్ మెంట్ స్టడీస్ ఎచ్.ఓ.డి. డాక్టర్ జి. కమల్ మాట్లాడుతూ ప్రస్తుత కాలములో వ్యాపారం చేయడం చాలా సులభ తరమని, ఎవరికైతే సృజనాత్మక & ఆవిష్కరణ ఆలోచనలు ఉంటాయో వారికీ వ్యాపారం మొదలు పెట్టడం కోసం ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ ఫైనాన్సు కార్పొరేషన్ (ఎ.పి.ఎస్.యఫ్.సి), డిస్ట్రిక్ట్ ఇండస్ట్రీ కార్పొరేషన్ (డి.ఐ.సి.), నేషనల్ బ్యాంక్ ఫర్ అగ్రికల్చర్ అండ్ రూరల్ డెవలప్మెంట్ (నాబార్డ్) ఇలా అనేక రాష్ట్ర మరియు కేంద్ర ప్రభుత్వ సంస్థలు ఆర్థిక సాయం అందజేస్తున్నాయని తెలియజేసారు. అలాగే వ్యాపారం యొక్క వీక్షణ, వ్యాపారంలో ఎదుర్కొనే రిస్క్, డబ్బు సేకరణ గురించి ప్రాథమిక సత్యాలు, ప్రైవేటు కోణం పెట్టుబడి, రుణ మూలాలు మరియు వెంచర్ కాపిటల్ జాబితా గురించి క్లుప్తంగా వివరించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.జె.ఎస్. కుమార్, కళాశాల ప్రెసిడెంట్ ఎల్.ఆర్.కె. ప్రసాద్, కళాశాల సెక్రటరీ అండ్ కరెస్పాండంట్ కె.ఎస్. అప్పారావు, వైస్ ప్రిన్సిపాల్ బి.ఎస్.ఎస్. పద్మజ, ఎం.బి.ఎ. డిపార్టుమెంటు విభాగాధిపతి డాక్టర్ ఎం.బి.సువర్చల, ఎంట్రెప్రెన్యూర్ సెల్ విభాగాధిపతి ఎం. భారత్ కుమార్, ఎం.బి.ఎ. అధ్యాపకులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# గ్రామీణ వైద్యుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా : మాజీ ఎమ్మెల్సీ టిడి జనార్ధన్



**గుడివాడ,డిసెంబర్ 12 (వార్తాప్రభ) :** గ్రామీణ వైద్యుల శ్రేయోభిలాషి Ex MLC, NTR లిటరేచర్ కమిటీ చైర్మన్ తొండపు (టిడి) దశరథ జనార్ధన్ ని గుడివాడ మాజీ మున్సిపల్ చైర్మన్ లంకదాసరి ప్రసాదరావు నేతృత్వంలో క్యాంప్ కార్యాలయం నందు ప్రాథమిక వైద్య సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు యామర్తి నాగేశ్వరరావు, ఫెడరేషన్ గౌరవ సలహాదారు డాక్టర్ షేక్ సిరాజ్, ఫెడరేషన్ మహిళా అధ్యక్షురాలు మాకినేని మాధురి, సీనియర్ రాష్ట్ర గ్రామీణ వైద్య సంఘ నాయుకులు నందూరి ఉమా శంకర్, BHMPA AP కృష్ణా జిల్లా అధ్యక్షులు సాగిరాజు ఉదయ భాస్కర రాజు. మర్యాద పూర్వకంగా కలసి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర గ్రామీణ వైద్యుల గుర్తింపు కోసం కోరడమైనది. ఈ సందర్భంగా జనార్ధన్ మాట్లాడుతూ త్వరలో గ్రామీణ వైద్య సంఘాల నాయుకులతో మరియు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి గారి సమక్షంలో వైద్య ఆరోగ్య శాఖ అధికారులతో సమావేశం ఏర్పాటు చెసి 429 .465 జి ఓ పై సమీక్ష చేసి గ్రామీణ వైద్యుల ఆకాంక్షను. ఆశలు ఆశయాలు నెరవేర్చడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చినారు. ఈ సందర్భంగా ఫెడరేషన్ నాయుకులు టిడి జనార్ధన్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసారు.

# నిఘా నీడలో బంటుమిల్లి మండలం - నేరాల నివారణ సమగ్ర భద్రతకు 15 సీసీ కెమెరాలు ఏర్పాటు



**కృత్తివెన్ను,డిసెంబర్ 12 (వార్తాప్రభ) :** కృష్ణా జిల్లా ఎస్పీ ఆర్. గంగాధర రావు ఐపీఎస్ సూచనల మేరకు బందరు ఎస్డిపిఓ మహమ్మద్ అబ్దుల్ సుభాన్ మరియు పెడన సీఐ కె. నాగేంద్ర ప్రసాద్ పర్యవేక్షణలో బంటుమిల్లి మండలం భద్రతను మరింత పటిష్టం చేసేందుకు చర్యలు చేపట్టారు. ఈ క్రమంలో, బంటుమిల్లి టౌన్లో స్కూల్స్ కాలేజీలు ప్రధాన ట్రాఫిక్ జంక్షన్లు ప్రార్థన మందిరాలు మరియు గ్రామాలను అనుసంధానం చేసే ప్రాంతాలను కవర్ చేసేలా దాతల సహకారంతో 15 సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. ఈ కెమెరాలను బంటుమిల్లి పోలీస్ స్టేషన్కు లింక్ చేసి పర్యవేక్షణకు అనువుగా తీర్చిదిద్దారు. సదరు సిసి కెమెరాలను ఈ రోజు డిఎస్పీ మహమ్మద్ అబ్దుల్ సుభాన్ ప్రారంభించారు. సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం ద్వారా పట్టణంలో నేరాలను నియంత్రించడం, ట్రాఫిక్ను పర్యవేక్షించడం, మరియు ప్రజల భద్రతను మరింత మెరుగుపరచడం జరుగుతుంది. కెమెరాలను స్టేషన్ లో లైవ్ లో పర్యవేక్షణ చేయబడుతుంది తద్వారా నేరాలకు వెంటనే స్పందించడం సులభమవుతుంది. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ..సీసీ కెమెరాలు సమాజ భద్రతకు ముఖ్యమైన సాధనాలు. ప్రజల సహకారంతో పోలీసులు మరింత సమర్థవంతంగా పనిచేయగలరనీ . ప్రతిఒక్కరూ నేరాలను నివారించడానికి తమ బాధ్యతను అర్థం చేసుకుని, అనుమానాస్పద విషయాలను పోలీసులకు తెలియజేయాలనీ . ఈ సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడం ద్వారా బంటుమిల్లి మండలాన్ని మరింత భద్రంగా ఉంచడం సులభమవుతుందనీ తెలిపారు. ప్రజా సంక్షేమానికి ప్రజల భద్రతకు ఉదారంగా ఆర్థిక సహాయాన్ని అందించిన దాతలను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో బంటుమిల్లి పోలీస్ స్టేషన్ ఎస్ఐ గణేష్ సిబ్బంది మరియు దాతలు పాల్గొన్నారు.

# కేటీఆర్ పైన దేశద్రోహం కేసు పెట్టాలి

● రాహుల్ గాంధీ కుటుంబానికి క్షమాపణ చెప్పాలి



**పెడన,డిసెంబర్ 12 (వార్తాప్రభ) :** కేటీఆర్ మీద పెట్టాలని కాంగ్రెస్ పార్టీ ఏపీ ఓబీసీ సెల్ చైర్మన్ శొంఠి నాగరాజు డిమాండ్ చేశారు. దేశంలో ప్రధాని అవకాశాలు వచ్చినప్పుడు సోనియా గాంధీ ఆర్థిక వ్యవస్థ గురించి ఆర్థిక నిపుణులు పివి నరసింహారావు మన్మోహన్ సింగ్ లను ప్రధాని చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీది అన్నారు.ఆర్థిక వ్యవస్థను ముందుకు తీసుకెళ్లేందుకు త్యాగాలు చేసిన కుటుంబాన్ని కేటీఆర్ విమర్శించడం తగదన్నారు. అలాగే ఇందిరా గాంధీ రాజీవ్ గాంధీ లు దేశ భవిష్యత్తు ముందుకు తీసుకువెళ్ళే విధంగా నడిపించిన వ్యక్తుల పేర్లను తుడిచేస్తా విగ్రహాలని తీసేస్తా అని అనడం దేశద్రోహం కింద తీసుకుని కేసు నమోదు చేయాలన్నారు. కేటీఆర్ ని వెంటనే శిక్షించాలని లేనిపక్షంలో కాంగ్రెస్ రాష్ట్రవ్యాప్తంగా కేటీఆర్ వ్యతిరేకంగా ఆందోళనకు సిద్ధమవుతుందని నాగరాజు హెచ్చరించారు. రానున్న రోజుల్లో కేటీఆర్ కి ఆయన నియోజకవర్గాల్లో కూడా గెలవనీయకుండా చూసే బాధ్యత కాంగ్రెస్ పార్టీ తీసుకుంటుందని కేటీఆర్ ను హెచ్చరిస్తు తక్షణమే రాహుల్ గాంధీ కుటుంబానికి క్షమాపణ చెప్పాలి అని డిమాండ్ చేసారు.అదే విధంగా ఈ విగ్రహాలు ప్లస్ ఇందిరా గాంధీ సోనియా గాంధీ పేరు తుడిచేసే విధానాన్ని వెంటనే మార్చుకొని వాళ్ళ నాన్న కూడా ఇలాంటి వ్యాఖ్యలు ఎప్పుడు చేయలేదు మరి కెసిఆర్ ఇందిరాగాంధీ కుటుంబం పై గౌరవం మర్యాదలుంటాయి అని ప్రశ్నించారు.అలా మాట్లాడటం సరి కాదని ఆంధ్రప్రదేశ్ నాగరాజు కేటీఆర్ పై ధ్వజమెత్తారు.

# గ్రీన్ వెహికిల్ ఎక్స్ పోను ప్రారంభించిన మంత్రి పొన్నం

**హైదరాబాద్, డిసెంబర్ 12 (వార్తాప్రభ) :** హైదరాబాద్ హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్ లో గ్రీన్ వెహికిల్ ఎక్స్ పో ను మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా నూతన ఎలక్ట్రిక్ వెహికిల్ లను పరిశీలించారు. అనంతరం మంత్రి పొన్నం మాట్లాడుతూ వాతావరణ కాలుష్యం నివారణకు, ఇంధన పొదుపుకు ఎలక్ట్రిక్ వెహికిల్స్ వినియోగం పెరుగాల్సి ఉందన్నారు. ఇందుకోసం ఇప్పటికే తెలంగాణ ప్రభుత్వం కొత్తగా పలు రాయితీలను ప్రకటించిందని, వాహన కొనుగోలుదారులు వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. హైదరాబాద్ను కాలుష్య రహిత మహానగరంగా తీర్చిదిద్దడంలో అవసరమైన నియమ నిబంధనలు, విధి విధానాలు తీసుకొస్తున్నామని, ఇందుకోసం అంతా సహకరించి ఎలక్ట్రిక్ వెహికిల్స్ వినియోగం దిశగా అడుగులేయాలని కోరారు.

# చంద్రబాబు అర్ధ సంవత్సర పాలన పూర్తిగా అర్ధరహితం: షర్మిల

**విజయవాడ, డిసెంబర్ 12 (వార్తాప్రభ) :** ఏపీలో కూటమి పాలనకు ఆర్నెల్లు పూర్తయిన సందర్భంగా రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల విమర్శనాస్త్రాలు సంధించారు. టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి నేతృత్వంలోని చంద్రబాబు గారి అర్ధ సంవత్సర పాలన పూర్తిగా అర్ధ రహితమని పేర్కొన్నారు. సూపర్ సిక్స్ హామీలకు ఈ ఆరు నెలల్లో దిక్కులేదు... మేనిఫెస్టోలో పేర్కొన్న 60 హామీలు పత్తా లేవని విమర్శించారు. "సింగిల్ సిలిండర్ తో మమ అనిపించారు. 3 వేల నిరుద్యోగ భృతి ఎక్కడ? 20 లక్షల ఉద్యోగాలు ఇస్తామన్నారు... ఇచ్చారా? అని అడుగుతున్నా. చదువుకునే ప్రతి బిడ్డకు రూ.15 వేలు ఇస్తామని పంగనామాలు పెట్టారు. రైతుకు రూ.20 వేలు ఇస్తామంటూ ప్రకటించిన అన్నదాత సుఖీభవ పథకాన్ని దుఃఖీభవ పథకంలా మార్చేశారు. ప్రతి మహిళకు రూ.1500 అన్నారు... ఈ ఆడబిడ్డ నిధి అడ్రస్ లేదు. ఆర్టీసీ బస్సుల్లో మహిళలు ఉచిత ప్రయాణం అన్నారు... ఎప్పట్నించో చెప్పమంటే పండుగలు, పబ్బాలు పేర్లు చెబుతున్నారు. జూన్ 12న తొలి సంతకం డీఎస్సీ ఫైల్ పై పెట్టారు... ఇప్పటికీ నోటిఫికేషన్ కు దిక్కులేదు. ఉచిత ఇసుక పథకంలో ఉచితం కనిపించడంలేదు.

# లయన్స్ క్లబ్ పూర్వాధ్యక్షులు పిన్నమనేని సాంబశివరావు జన్మదిన వేడుకలు..



**గుడివాడ,డిసెంబర్ 12 (వార్తాప్రభ) :** లయన్స్ క్లబ్ సీనియర్ నాయకులు, పూర్వాధ్యక్షులు, ఎన్టీఆర్ స్టేడియం మాజీ వైస్ చైర్మన్ పిన్నమనేని సాంబశివరావు పుట్టినరోజు వేడుకలను లయన్స్ క్లబ్ గుడివాడ అధ్యక్షులు ఉప్పలపాటి సతీష్ ఆధ్వర్యాన రాజేంద్రనగర్ స్టేట్ బ్యాంక్ ఎదురువీధిలో గల సాంబశివరావు ఇంటి వద్ద నిర్వహించారు. ఈ సందర్భంగా సాంబశివరావు, శైలజ దంపతులను అభినందించారు. లయన్స్ క్లబ్ సీనియర్ నాయకులు, ప్రముఖ న్యాయవాది నిడమానూరి ప్రభాకరరావు, అడబాల అప్పారావు, త్రివేణి శంకర్ తదితరులు మాట్లాడుతూ గుడివాడ లయన్స్ క్లబ్ అభివృద్ధికి సాంబశివరావు అందించిన సేవలు స్ఫూర్తిదాయకమన్నారు. లయన్స్ క్లబ్ అభివృద్ధికి ఇప్పటికీ ఆయన తనవంతు సహకారాన్ని అందించడం అభినందనీయమన్నారు. విఘ్నేశ్వర స్వామి ఆలయ కార్యనిర్వహణాధికారి యార్లగడ్డ శ్రీనివాసరావు, జాస్తి రమణమూర్తి, పోలవరపు సుబ్రహ్మణ్యం, విస్సంశెట్టి కృష్ణకిషోర్, రిటైర్డ్ బ్యాంక్ ఎంప్లాయి పివిఆర్ ప్రసాద్, డి. శివన్నారాయణ తదితరులు సాంబశివరావు, శైలజ దంపతులను అభినందించినవారిలో ఉన్నారు.

# స్వర్ణాంధ్ర విజన్ఏ2047 కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం

● ఎంపీడీవో చిన్న రాట్నాలు



**విస్సన్నపేట,డిసెంబర్ 12 (వార్తాప్రభ) :** స్వర్ణాంధ్రప్రదేశ్ భవిష్యత్తు ఆవిష్కరణ( స్వర్ణాంధ్రఏ2047) కార్యక్రమాన్ని విజయవంతం చేద్దామని ఎంపీడీవో చిన్న రాట్నాలు సచివాలయ ఉద్యోగుల సమావేశంలో చెప్పారు. మండల మరియు గ్రామ పంచాయతీ ల స్థాయిలలో స్వర్ణాంధ్ర విజన్ రూపొందించడం జరుగుతున్నందున గ్రామాలు మండలాలు బాగుంటేనే జిల్లాలు తద్వారా నవ్యాంధ్రప్రదేశ్ అభివృద్ధి మహెూన్నతంగా జరుగుతోందన్న సత్యం అందరికీ తెలిసిందేనని వృద్ధిరేటు సాధించేందుకు కలిసికట్టుగా పని చేద్దామన్నారు. ప్రజా చైతన్యమే శ్రీరామరక్ష అనే నానుడి లక్ష్యంగా అందర్నీ కలుపుకొని ముందుకు వెళదామని ఎంపీడీవో ఆయన చెప్పారు. సమిష్టిగా తొలి అడుగు శుక్రవారం విజయవాడ ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం లో రాష్ట్ర ముఖ్యమంత్రి వంశ్యలు నారా చంద్రబాబు నాయుడు ముఖ్య అతిథిగా జరిగే స్వర్ణాంధ్రప్రదేశ్ భవిష్యత్తు ఆవిష్కరణ ఉత్సవ మహెూత్సవ సంబరాల కార్యక్రమాన్ని విజయపథంలో నడిపేందుకు అందరం కలిసి పని చేద్దామన్నారు.

# కీర్తిశేషులు సత్యనారాయణ యాదవ్ ఘన నివాళి..



**హైదరాబాద్, డిసెంబర్ 12 (వార్తాప్రభ) :** మసీద్ బండ అలనాటి ప్రముఖులు,కీర్తిశేషులు మారబోయిన సత్యనారాయణ యాదవ్ 25వ వర్ధంతి సందర్భంగా జరిగిన కార్యక్రమంలో వారి సోదరుడు, మాజీ ఎమ్మెల్యే మారబోయిన బిక్షపతి యాదవ్, "భేరి" న్యూస్ అధినేత సామాజిక సేవ రత్న బేరి రామచందర్ యాదవ్ తో పాటు స్థానిక నాయకులు ఘన నివాళు లర్పించారు. వారి కుమారుడు కాంగ్రెస్ యువజన రాష్ట్ర నేత మారబొయిన అనిల్ కుమార్ యాదవ్ తన తండ్రి కీర్తిశేషులు సత్యనారాయణ యాదవ్ 25వ వర్ధంతి సందర్భంగా జ్ఞాపకార్థం మసీదు బండ ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థిని ,విద్యార్థులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.



6 వార్డ్ జనసేన పార్టీ కార్యకర్త నందం రేవంత్ పుట్టిన రోజు సందర్భంగా గురువారం మధ్యాహ్నం పార్కు లో ని అన్న క్యాంటీన్ లో పేదలకు భోజనం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జనసేన పార్టీ గుడివాడ ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్ గారు పాల్గొనగా, పట్టణ అధ్యక్షులు మజ్జి శ్రీనివాస రావు, పట్టణ ప్రధాన కార్యదర్శి సాయన రాజేష్, ఐటి కోఆర్డినేటర్ చింత రామకృష్ణ, బుడమ రాజు, వై శ్రీనివాస రావు, గునుకుల వినోద్, నవీన్, విశ్వేశ్వరరావు, సాయికృష్ణ మరియు వీరమహిళలు కళ్యాణి, సౌమ్య పాల్గొన్నారు.

-గుడివాడ,డిసెంబర్ 12 (వార్తాప్రభ) :









# స్వర్ణాంధ్ర@2047

## సంపన్నమైన, ఆరోగ్యవంతమైన, సంతోషకరమైన ఆంధ్ర

# పది సూత్రాలు ఒక విజన్

స్వర్ణాంధ్రప్రదేశ్ బంగారు భవిష్యత్తు

**ఆవిష్కరణలో మాతో చేరండి**



- పేదరిక నిర్మూలన
- ఉపాధి కల్పన
- నైపుణ్యం & మానవ వనరుల అభివృద్ధి
- ఇంటింటికీ నీటి భద్రత
- రైతు – వ్యవసాయ సాంకేతికత
- ప్రపంచస్థాయి పంపిణీ వ్యవస్థ (లాజిస్టిక్స్)
- శక్తి మరియు ఇంధనాల వ్యయ నియంత్రణ
- అన్ని రంగాలలో పరిపూర్ణ ఉత్పాదన
- సమగ్ర విధానాలతో స్వచ్ఛాంధ్ర
- అన్ని దశలలో సమగ్ర సాంకేతికత

**తేదీ : 13-12-2024**

**వేదిక : ఇందిరా గాంధీ స్టేడియం, విజయవాడ**

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188